# జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా గాడిపెల్లి మధుగౌడ్



**ప్రభాతవార్త, వరంగల్ :**
జాతీయ సమాచార హక్కు సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్‌గా సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధుగౌడ్‌ను నియమించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి నియామక పత్రం శనివారం గాడిపెల్లి మధుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు తీయాలన్నారు, అలాగే సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని

2లో..




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 14, జనవరి 2024 | 16 పేజీలు




వివరాలు 2 లో..

# కాలు దువ్వుతున్న.... కో'ఢీ'

- సంక్రాంతికి సిద్ధమైన కోళ్లు
- సరిహద్దు ప్రాంతాల్లో భారీగా ఏర్పాట్లు..
- ప్రతిఏటా పోలీసుశాఖకు పోరు తప్పని పరిస్థితి..
- ప్రతి ఏటా ఈ పోరులో కోడే గెలవడం గమనార్హం..
- తెలంగాణ, మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి పందెంరాయుళ్లు

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**
సంక్రాంతి అంటేనే కోడిపందాలు అనే రీతిలో సాగుతాయి. అవి సంక్రాంతిలో భాగస్వామ్య మయ్యాయి. ఓ ఆనవాయితీగా మారాయి. ఈపందేల విషయంలో ప్రతి యేటా నిర్వాహకులకు, పోలీస్ శాఖకు పోరు తప్పని పరిస్థితి. ఇప్పటికే కోడిపందేలు సరిహద్దు ప్రాంతాలతో పాటు ఆయా ప్రదేశాల్లో రహస్యంగా సాగుతున్నాయి. పోలీసులు ఎంత పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నా..తగ్గేదేలే..! అంటూ నిర్వాహకులు ముందు కొస్తున్నారు. ఇక పందెం ప్రాంతం సందడే..సందడి. సామాన్యుల నుంచి, వ్యాపారులు. ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనే ఈ ఢీని కొంమంది ఆహ్లాదంగా చూడడానికి వస్తుంటారు. సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఏటా కోడిపందాలు జరుగుతాయా లేదా అనే దానిపై ఎడతెగని చర్చ జరుగుతూ ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనివ్వబోమని పోలీసులు, తగ్గేదేలే అంటే నిర్వాహకులు ప్రతిఏటా పోటీపడుతున్నప్పటికీ చివరికి కోడె గెలుస్తుంది. ఎన్ని అవంతరాలెదురైనా కోడిపందాలు నిర్వహించి తీరుతారు. ప్రతిఏటా మాదిరిగానే ఈఏడాది కూడా కోడిపందాలను అడ్డుకునేందుకు ముమ్మర చర్యలు చేప డుతున్నారు. ఈ ఆంక్షలన్నీ చిన్నచిన్న బరులకే

# పండుగ పూట ..... పస్తులే..



- మండుతున్న నిత్యావసర ధరలు
- సామాన్యుడిపై పెనుభారం
- బ్లాక్ చేస్తున్న వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు



2లో..

**ప్రభాతవార్త, వరంగల్ :**
నిత్యా వసరాల ధరలు నానాటికి పెరుగు తున్నాయి, సామాన్యులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా పెరుగు తున్న ధరలు సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు పెనుభారంగా మారాయి. నిత్యావసర వస్తువులు లేనిదే పూట గడవని పరిస్థితులో పేద కుటుంబాలు ఎప్పటికప్పుడు అవసరాన్ని బట్టి కొనుగోలు చేస్తున్నారు. సంక్రాతి పర్వ దినాన్ని పురస్కరించుకొని పిండి వంటలు చేస్తామంటే సామాన్యూలు ఉక్కిరిబిక్కిరి అవు తున్నారు. పండుగ పూట పస్తులు ఉండాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, నూనె, ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, కారం, పసుపు, ఉప్పు, పుప్పు ఇలా ఏది చూసిన ధరలు మండు తున్నాయి. నిత్యావసరల వస్తువుల ధరలు ఇంతా పెద్ద మొత్తంలో ఎన్నడూ పెరగలేదని వాపోతున్నారు.

**నోరెళ్లబెడుతున్న సామాన్యులు**
గత నెలలో రూ.130 కిలో ఉన్న కంది పుప్పు ఇప్పుడు రూ.170 వరకు చేరుకున్నాయి. చింతపండు అయితే రూ.70 నుంచి రూ. 120కి అమాంతం పెరిగింది. ఎల్లిగడ్డ అయితే ఏకంగా రూ.200 నుంచి రూ.340కి పెరిగింది. జిలకర్ర కిలో ధర చూస్తే ఏడాదిలో రూ.200 నుంచి రూ. 550కి పెరిగింది. ఇలా కారం పొడి, ఎండు మిర్చి, నువ్వులు. శనగలు, పల్లీలు,

# నేటి నుండి రాహుల్... భారత్ జూడో న్యాయ్ యాత్ర

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
దేశ ప్రజల కోసం కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్రను విజయవంతంగా చేపట్టి భారత ప్రజలలో కాంగ్రెష్ శ్రేణులలో జోష్ నింపిన విషయం విధీతమే కాగా మరో ఏఐసిసి అగ్రనేత మరో భారత్ జూడో న్యాయ్ యాత్రకు శ్రీకారం చుట్టారు. నేటి నుండి మార్చి 20 వరకు మణిపూర్ నుండి ముంబై వరకు చేపట్ట నున్న న్యాయ్ యాత్రలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తొలిరోజే పాల్గొంటు ండటం ప్రాధాన్యతను సంత రించు కుంది. పాదయాత్రల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని కలిగించుటకు ఇటీవలనే భారత్‌లో రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ



- తొలిరోజు యాత్రలో పాల్గొననున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
- జనవరి 14 నుండి, మార్చి 20 వరకు మణిపూర్ టూ ముంబాయి మొత్తం 6713 కిలో మీటర్లు
- 15 రాష్ట్రాలు, 110 జిల్లాల్లో కొనసాగనున్న యాత్ర

16 పేజీలో...

# ఐలోని మల్లన్న..... దండాలో

- దారులన్నీ ఐనవోలు వైపే...
- వేలాదిగా తరలివస్తున్న భక్తజనం
- మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు
- నేడు భోగి పర్వదినం...



౧ పేజీలో

**ఐనవోలు,జనవరి13,ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం విరాజిల్లు తుంది. ప్రతి ఏటా మకర సంక్రాంతి నుండి ఉగాది వరకు అత్యంతవైభవంగా ఉత్సవాలు జరుగుతాయి.శనివారం ధ్వజారోహంతో ఉత్సవాలు ప్రారంభం కాగా వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఐనవోలు వైపు దారిపట్టి తరలిరావడంతో సందడిగా మారింది. ఉదయం తెల్లవారు జామున భక్తులు ఆలయానికి చేరుకొని విడిది చేశారు. వేకువ జామునే అర్చకులు స్వామివారికి మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్ధతిలో అభిషేకాలు స్వామివారి కల్యాణం,రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పట్నాలు వేసి బోనం వండి భక్తిశ్రద్ధలతో మల్లన్నకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ఒడి బియ్యం, వస్త్రాలు, ముత్తైదు సామగ్రి ముట్టజెప్పారు.ఒగ్గు పూజారులు పట్నాలు వేసి పూర్వీకులను స్తుతించారు.బోనాలపై దీపాలు వెలుగించి శివతాండవం చేస్తూ ఆలయం

# పండుగ పూట పస్తులే

**మొదటి పేజీ తరువాయి :**

పల్లీలు, పామాయిల్ తదితర ప్రతీ నిత్యావసర ధరలన్నీ ఆకాశన్నంటుతున్నాయి.

**ఏ పూటకు ఆపూట..**

సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు ధరలు శరాఘాతంగా మారాయి. గత నెలకు ఈ నెలకు 50 శాతం అదనపు ఖర్చులు మీదన పడుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కూరగాయాలు,మటన్, కొడి గుడ్డు ధరలు కూడా మండిపోతున్నాయి. ఇంత ధరలు పెట్టి ఏమీ కొనలేమని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. పేద కుటుంబాలైతే ఏ పూటకు ఆపూట అన్నట్లుగా కాలం గడుపు తున్నారు.

**బ్లాక్ చేస్తున్న వ్యాపారులు..**

ఉత్పత్తులు పడిపోవడంతోనే ధరలు విపరీతంగా పెరిగియని వ్యాపారులు తెలుపు తున్నారు. దీనిని ఆసరగా చేసుకుని కొందరు వ్యాపా రులు బ్లాక్ చేసి ధరలు పెంచుతున్నారని సామా న్యులు ఆరోపిస్తున్నారు. నానాటికి పెరుగు తున్న ధరలను నియంత్రించాల్సి న అవసరం ఉందని వినియోగదారులు కోరు తున్నారు. పౌరసరఫరాలు అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ధరల నియంత్రణ అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**సగం సమాను వస్తలేదు : సరిత, వరంగల్**

మార్కెట్ వస్తే చుక్కలు కనిపిస్తున్నాయి. ఇటీవల ధరలు భాగా పెరిగినయి. ఒక్కొక్క వస్తువు మీద ఊహించని తీర్గ ధర పెరిగింది, గతంలో నెలకు రూ.3000 పెడితే ఇంటికి అవసరమైన మొత్తం సమాన్లు వచ్చేయి. ఇప్పుడు రూ.6000 పెట్టినా వస్తలేవు. మరి పండుగా పూట ధరలు పెరగడంతో ఏమీ కొనే పరిస్థితి లేదు. పస్తులే ఉండాల్సి న పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం పట్టించుకోని ధరలు తగ్గించాలి.

| నిత్యావసర వస్తువు | డిసెంబర్ | ప్రస్తుతం |
|---|---|---|
| సన్‌ఫ్లవర్ నూనె | 102 | 110 |
| పామాయిల్ | 60 | 80 |
| మినపప్పు | 115 | 130 |
| కందిపప్పు | 130 | 170 |
| పెసరుపప్పు | 105 | 125 |
| శనగపప్పు | 70 | 90 |
| పల్లీలు | 110 | 190 |
| నువ్వులు | 130 | 180 |
| చింతపండు | 80 | 150 |
| కారంపొడి | 200 | 350 |
| ఎండుమర్చి | 150 | 260 |
| ధనియాలు | 70 | 120 |
| అవాలు | 90 | 130 |

# జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా గాడిపెల్లి మధుగౌడ్

**మొదటి పేజీ తరువాయి :**



సూచించారు. అనంతరం గాడిపెల్లి మధు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ గురుతర బాధ్యత అప్పగించిందనకు వారికి ధన్యవాదాలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి తోడ్పడడంతో పాటు అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడుతానని స్పష్టం చేశారు. అలాగే సంస్థ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు, అడ్వైజర్, జలసాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, ప్రొఫెసర్ డాక్టర్ బానోతు ధర్మా నాయక్, విశ్రాంత ఐఏఎస్, సంస్థ జనరల్ సెక్రటరి డాక్టర్ పబ్బు ధర్మరాజు, జాతీయ కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి తదితరులకు ఆయను కృతజ్ఞతలు తెలిపారు.

# కాలు దువ్వుతున్న..కో'ఢీ'

**మొదటి పేజీ తరువాయి :**

పరిమిత మవుతున్నాయి. సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాల్లో కోడి పందాలకు కాలు దువ్వుతూనే ఉన్నాయి. ఇప్పటికే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆయా మండలాల నుండి పందెం కోళ్లను బరిలో దించేందుకు వాహనాల్లో చాలా మంది తరలి వెళ్లారు. లక్షలాది రూపాయలతో కోడిపందాలు జరుగు తుండడం విశేషం. కోడిపందాల స్థావరాల వద్ద వారికి సౌకర్యవంతంగా ఉండేందుకు త్రాగునీరు, మద్యం, చిరుతిండ్ల వంటకాలు ఇతరత్రాలు వారికి అందుబాటులో ఉండడం విశేషం.

**-చేతులు మారనున్న లక్షలాది రూపాయలు..**

కోడిపందాల్లో లక్షలాది రూపాయలు చేతులు మారుతుంటాయి. ఏడాది పొడవునా ఎంత కష్టపడినా పెద్ద పండుగగా పిలుస్తున్న ఈ సంక్రాంతి పండుగ మూడు రోజులకు డబ్బుకు వెనుకాడకుండా ఎవరిస్థాయిలో వారు నోట్లకట్టలు ఫణంగా పెటట్డం రివాజుగా మారుతోంది.

**-కోడి పందాల పిచ్చి ఎప్పటిదో..**

రెక్కలు రెండు సగం విప్పి తళతళ మెరిసిపోయే కత్తిన కట్టిన ఎడమకాలిని ఎగరేసి ప్రత్యర్థి కోడి గుండెల్లో దించడానికి ప్రయతనఇనంచే పందెం పుంజులంటే పడి చచ్చే వారెందరో. కోడిపందాలు అనగానే తెలుగు వాడి మదిలో కోడి పౌరుషాలు వలె పౌరుషాలు కదలా డుతాయి. పనికారాని పౌరుషాలతో కోడిపందాలు వేసి యుద్ధాలు కొనితెచ్చుకొని కాలగర్భంలో కలిసిపోయిన చరిత్రలు మనకు తెలిసిందే. కోడిపందాల్లో రాజ్యాలను ఫణంగా పెట్టి యుద్ధాలు చేసుకున్న సంఘటన నేటికీ మర్చి పోలేము.

**-నాడి తెలిస్తేనే పందె కొడతారు..**

కోడిపందాలంటే ఆషామాషీగా డబ్బులు వెదజల్లడం కాదంటారు పందాల నిపుణులు. పందెం కాసేటప్పుడు తన కోడి ఎదుటివాడి కోడి నాడి తెలుసుకుని పందెంలో పాల్గొనాలంటారు. ఎంతో అనుభవం ఉంటేనే ఈ పందెం నెగ్గుకురావచ్చు. రెండు పుంజులను బరిలో దించినప్పుడు క్షణాల్లో ఆ పుంజుల యొక్క సత్తా తెలిసిపోతుంటుంది. రంగు, రకం, సమయాన్ని బట్టి పందాలు కడతారు. ఏజాతి పుంజు ఏజాతి పుంజుతో తలపడితే ఆ సమయంలో ఎలా గెలువగలుగుతుందో అనేది కూడా నిపుణులకు తెలుస్తోంది. రెండు పుంజుల కాళ్లకు పదునైన కత్తులు (2నుండి 4అంగుళాలు) కట్టి ఒకదానితో మరోదాన్ని పోటీగా బరిలోకి వదులుతారు. అవి గాల్లోకి ఎగురుతూ కాళ్లకు కట్టిన కత్తులతో పోట్లాడుకుంటూ చివరికి శరీరం నిండా తెగిన గాయాలతో రక్తసిక్తమై ఏదో ఒకటి చనిపోతుంది. దీంతో బతికినదాన్ని గెలిచినట్లుగా ప్రకటిస్తారు. కోడిపుంజును బరిలో వదిలినప్పుడు ప్రశాంతంగా ఉన్నప్పటికీ ముందు ఏ కోడి దెబ్బతీస్తుందా..పౌరుషంతో వీరకిశోరంలా ముందు ఉరుకుతుందా అని చుట్టూ ఉండేపై పందెం వాళ్లంతా ఉత్కంఠతో దెబ్బలాడు కుంటుంటే ప్రేక్షకుల చప్పట్లు, ఈలలతో ఆప్రదేశమంతా మార్మోగిపోతుంది.

**-కోళ్ల రకాలు ఎన్నెన్నో..**

పందెం కోళ్ల రకాలు పరిశీలిస్తే అన్ని ఇన్ని కావు. వీటిలో కొన్ని రకాలకు అధిక డిమాండ్ ఉంటుంది. ఈకోళ్లలో రంగును బట్టి ఆయా రోజుల్లో రక్తప్రసరణ జరుగుతుందని, అందువల్ల కాలనుగుణంగా పందెం కాయాలంటారు నిపుణులు. ఏజాతి కోడికి రక్తప్రసరణ బాగా ఉండి పోరాట పటిమకు దోహదపడుతుందో ముందుగానే పసిగట్టి పందాలు కాస్తుంటారు. కోడిపందాలు మూడు రకాలుగా ఉన్నప్పటికీని కత్తులు కట్టి పొట్లాడించే వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే క్రికెట్‌లో 20-20 మ్యాచ్‌కు క్రేజ్ పెరిగినట్లుగానే నిముషాల్లో ఫలితాలు వచ్చే కత్తులు కట్టే పందాలకే ఇప్పుడు మోజు ఎక్కువైంది. చిన్నపెద్దా అనే తేడా లేకుండా వెంటనే ఫలితాలొచ్చే పందాలనే పందాల రాయుళ్లు, ప్రేక్షకులు మొగ్గుచూపుతున్నారు.

# చిన్న మల్లయ్యను పరామార్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని గాంధీచౌక్‌లో ఉంటున్న ఒడ్నాల చిన్న మల్లయ్య గత కొద్ది రోజుల నుండి ఆనారోగ్యంతో చికిత్స పొందు తుండగా శనివారం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఆయన నివాసానికి వెళ్లి పరామార్శించారు. ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్‌బాబు చిన్న మల్లయ్యకు దైర్యం చెప్పారు. తిరిగి ఆరోగ్యంగా ఉండి కుటుంబానికి అండగా ఉండాలని చెప్పారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఒడ్నాల ప్రవళ్లిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, యెల్లెంకి వంశీ, మూల పురుషోత్తం రెడ్డి, పర్శవేన మోహాన్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు టక్కెగారి రాధాకృష్ణ, న్యాయవాది లోకే రాధాకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

# ఆదర్శంతమైన పరిపాలనను అందిస్తాం

**-ఎన్నికల హామీలో ప్రజలకు ఇచ్చిన మాట నెరవేరుస్తాం**
**-సంవత్సరంలోగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి**
**-కాటారం నుండి పెద్దపల్లికి జాతీయ రహదారికి త్వరలో కృషి**
**-ఓటేసీ గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు**
**-విజయోత్సవ ర్యాలీలో ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

*కాటారం, జనవరి 13, ప్రభాతవార్త*

మంథని నియోజకవర్గంలో ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తామని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం రాత్రి మంత్రి శ్రీధర్‌బాబు కాటారం మండలంలో విజయోత్స వ ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, పూలవర్షం కురిపించారు. కాటారం మండలం సమీపం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అభివాం తెలియజేశారు. అనంతరం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. ధరిణీ ఫోర్టల్‌ను రూపుమాఫీ దాని స్థానంలో భూమాత ఫోర్టల్‌ను అతి త్వరలో ప్రారంభిస్తామన్నారు. నిరుద్యోగులు ఎక్కడా కూడా నిరుత్సాహక పడకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను రూపొందిస్తామని అన్నారు. అతి త్వరలో కాటారం నుండి పెద్దపల్లి వరకు జాతీయ రహదారి కార్యక్రమానికి



శ్రీకారం చూడుతామని అన్నారు. ఎన్నికల వేళ మాపై మాకుటుంబంపై ఎంతో మంది పరోక్షంగా వివిధ వ్యాఖ్యలు చేశారని కానీ ఈప్రాంత ప్రజలు అబద్ధపు, అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టి ఓటు రూపంలో మాకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు వచ్చారని అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం 9ఏండ్ల కాలంలో ఈప్రాంత ప్రజల చిరకాలవాంఛ అయిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును కక్ష్యపూరితంగా అడుగున పడేశారని దాన్ని కేవలం 365రోజుల్లో పూర్తి చేసి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది గుండాలు రౌడీయిజం, గుండాయిజం చేశారని, ఎన్నికల సమయంలో కూడా మహముత్తారం మండలంలో అల్లర్లు, బెదిరింపులకు పాల్పడ్డారని, దానికి అనుగుణంగా కొంతమంది అధికారులు వారికి ఒత్తాసు పలికారని అన్నారు. వీటినంతటిని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, తాము రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినప్పటికీ కూడా ఎవ్వరిని కూడా నొప్పివ్వలేదని అన్నారు. మహదేవపూర్ మండలం అన్నారం ప్రాంతంలో దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు అసువులుబాస్తే దాన్ని కూడా ప్రతిపక్ష నాయకులు, నీచులు రాజకీయంగా వాడుకు న్నారన్నారు. శ్రీపాదరావుకు సంబంధించిన స్ఫూర్తి చిహ్నంపై కొంమంది బిఆర్ఎస్ కార్యకర్తలు కావాలనే మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ విగ్రహన్ని పెట్టి అబాసుపాలు చేశారని, ఆనాడే తామంతా అట్టి దుశ్యర్యని తీవ్రంగా ఖండించామని అన్నారు. ఈప్రాంతంలో 9ఏండ్లలో కుంటుపడిపోయిన పనులన్నింటినీ ఒక్కటొక్కటీగా తాము పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిన సుమారు 40రోజుల్లోనే ఆరుగ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10లక్షల వరకు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో గృహిణీలకు రూ.2,500లను అమలు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ప్రజాపాలనలో లబ్దిదారులు పెట్టుకున్న దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తుందని, ప్రస్తుతం వాటిని ఆన్‌లైన్ ద్వారా చేపడుతున్నట్లు తెలిపారు. చేసిందో వారికి ఏవిధంగా బుద్ధి చెప్పాలో ప్రజలు చెప్పారాన్నరు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఎంపిపిల ఫోరం ఉపాధ్యక్షుడు, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండం వసంత రెడ్డి, చీమల వెంకటస్వామితో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎతుత్న పాల్గొన్నారు.

# నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త- కరీమాబాద్:

నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్, వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు అంబటి రాజేందర్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. దీనిలో హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా మునిగాల అనిల్‌ని, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకటేశ్, జిల్లా కోశాధికారి మడికొండ రవి, ముఖ్య సలహాదారులుగా చెదలవాడ లక్ష్మీనారాయణ, ఎండి ఖాజాపాషా, మహిళా కార్యదర్శి రావుల రజినీ, కీర్తి చంద్రకళ, ఉపాధ్యక్షులు ఆకులపల్లి రమేష్, మందపురి అవోక్, సహాయ కార్యదర్శి వేల్పుల ప్రభాకర్, పెండ్యాల నాగరాజు, ప్రచార కార్యదర్శిగా బత్తిని గోపి, ఎండి. అఫ్జల్, కార్యవర్గ సభ్యులుగా నన్నెబోయిన రవి, యాటాకాల కోటేశ్వర్, వడ్డెపెల్లి రాజు, వెలిగేటి సురేందర్, బొమ్మతి రాముల్, బుర్రు హైమావతి, పెండ్యాల సాగర్, బాదావత్ బాలాజీలను ఎన్నుకున్నారు.



## నేరాలు-దారుణాలు

## గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం చేయండి..!

-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జనవరి 13, ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు న్యాయం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. ఇప్పటికీ పునాదులా స్థాయి నుంచి కప్పు లెవల్ వరకు నిర్మాణాలు చేసుకున్నారని తెలిపారు. ఆలస్యదారులకు న్యాయం చేసి ఆదుకోవాలని ఇందిరమ్మ లబ్ధిదారుల పేరిట వారిని కూడా పరిగణించాలని కోరారు. పరకాల నియోజకవర్గంలో గృహలఓక్మ పథకంలో 3000 హనుమకొండ జిల్లాకు 1605, వరంగల్ జిల్లాకు 1395 మంది లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఇండ్ల నిర్మాణం కూడా చెపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఇండ్లు నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని లబ్ధిదారుల పక్షాన హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో లబ్ధిదారుల పక్షాన కోర్టును ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. కోర్టు నుండి సానుకూలంగా స్పందన వచ్చిందని, పేదవారు గత ప్రభుత్వం అందించిన గృహలక్ష్మి పథకంలో ఇండ్లు నిర్మాణం చేపడితే రద్దు చేస్తే ఎలా అని కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని తెలిపారు. వెంటనే గృహలక్ష్మి పథకంలో పరకాల నియోజకవర్గంలో 3000 మంది లబ్ధిఆరుల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టిన సుమారు 500 మందికి వెంటనే బిల్లు చెల్లించాలని, అదేవిధంగా మిగతా లబ్ధిదారులకు కూడా పున:పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు కోర్టు ఆదేశించిందని ధర్మారెడ్డి తెలిపారు. గృహలక్ష్మి లబ్ధిదారులకు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటానని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.

## దేవాలయ ఉత్సవ కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త





మండలంలోని కాల నాయక్‌తండా గ్రామంలో హనుమాన్, దుర్గామాత, నూతన దేవాలయ ఉత్సవ కమిటిని సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బానోతు వీరన్ననాయక్ ఆధ్వర్యంలో ఎన్నిక చేపట్టగా గౌరవ అధ్యక్షులుగా గుగులోతు అమృనాయక్ అలాగే కమిటీ అధ్యక్షులుగా బానోతు రాములునాయక్, ఉపాధ్యక్షులుగా వేములపల్లి ప్రకాష్‌గుప్తా, ప్రధాన కార్యదర్శిగా నరేష్, గుగులోతు వీరన్న, బానోతు రమేష్, కోశాధికారిగా బాదావత్ తిరుపతిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వీరు, జవహార్‌లాల్, నిమ్మ, గోవిందు, లక్ష్మణ్, తరుణ్, రాజేష్, భద్రు, సంతోష్ తదితరులు ఉన్నారు.

## ధర్మతండాలో క్రీడాపోటీలు ప్రారంభం

చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త

మండలంలోని ధర్మతండా గ్రామంలో హనుమాన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు చెన్నరావుపేట ఎస్ఐ పస్తం శ్రీనివాస్, డా.బోడ అనిల్‌నాయక్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు యువకులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. క్రీడా పోటీలతో శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగోతు వీరాసింగ్, భోడ భద్రునాయక్, రవి, బోడ దేవ్‌సింగ్, వాల్‌సింగ్, వెంకన్న, రఫి, వాల్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త

భారత జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తడిగొప్పుల మలేష్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి నర్సంపేట నియోజకవర్గ నాయకులు తడిగొప్పుల ప్రవీణ్, సంతోష్, రాజు, రావుల రాకేష్, అంబి రమేష్, తెలంగాణ విజయ్, వినయ్, శ్రీకాంత్, మాచర్ల శరత్, రాజగోపాల్, విక్రమ్, రవితేజ, రమేష్, పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు

నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులను ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. శనివారం ఒక ప్రకటణ ద్వారా ఆయన మాట్లాడుతూ 14న బోగి, 15 సంక్రాంతి, 16న కనుమ పండుగల సందర్భంగా మార్కెట్ యార్డు యందు వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరుగవు ఇట్టి విషయాన్ని గమనించాలని, తిరిగి బుదవారం 17న వ్యవసాయ మార్కెట్ యదాతదంగా కొనసాగడం జరుగుతుందన్నారు.

## నేడు షిరిడి సాయిబాబా 20వ వార్షికోత్సవం

పరకాల, జనవరి 13, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని సద్గురు శ్రీషిరిడి సాయిబాబా మందిరములో 20వ వార్షికోత్సవం ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జనవరి 14న రథోత్సవం, 15న భజన పోటీలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఈ భజన పోటీలలో వివిధ భక్త మండలలు పాల్గొని స్వామిగా వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. భజన పోటీలలో ప్రథమ బహుమతి 15, 016 రూపాయలు, రెండవ బహుమతి 10,016 రూపాయలు, తృతీయ బహుమతి 8016 పాల్గొన్న ప్రతి భజన మండలికి ప్రోత్సాహ బహుమతిగా 2016 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భజన మండలిలో పాల్గొన్న దల్చిన వారు ఆలయ అర్చకులు కాటూరి రామకృష్ణ ఆలయ ప్రధాన అర్చకులు 9491531226, ఇతర నెంబర్లు 9849541954, 9704121399, 9704291019, 9849776615 సంప్రదించగలరని కోరారు.

# కొత్తకొండ జాతరకు వరంగల్-I డిపో స్పెషల్ బస్సులు

ప్రభాతవార్త- బాలసముద్రం:



కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు ప్రత్యేకంగా అదనపు బస్సు సర్వీసులను నడుస్తున్నట్లు వరంగల్- 1 డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు తెలిపారు. శనివారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ జాతరలో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. హనుమకొండ, హసన్‌పర్తి, ఎలుకతుర్తి, ముల్కనూరు మీదుగా కొత్తకొండకు బస్సులు నడుస్తున్నాయన్నారు. పెద్దలకు 60 రూపాయలు, చిన్నారులకు 30 రూపాయలు టికెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందించిన నాయిని నీలిమారెడ్డి

ప్రభాతవార్త- బాలసముద్రం:



హన్మకొండ నయీమ్ నగర్ తేజస్విని స్కూల్‌లో మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సుమన్ టీవి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా3 వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సతీమణి నాయిని నీలిమారెడ్డి కూతురు డా.నాయిని గోదారెడ్డి పాల్గొన్నారు. అనంతరం గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## అనారోగ్యంతో తాపి మేస్త్రి మృతి

చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త

అనారోగ్యంతో తాపి మేస్త్రి మృతిచెందిన సంఘటన చెన్నారావుపేట గ్రామంలో శనివారం ఉదయం నెలకొంది. గ్రామానికి చెందిన తాపిమేస్త్రీ రాదారపు సారయ్య గతకొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాదపడుతున్నారన్నారు. ఆరోగ్యం విషమించి మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కాగా బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఉపేందర్, బొత శ్రీను, లక్క రాజు, సతీష్, అల్లాడి నారాయణ, రాజు, మహేష్, అశోక్ తదితరులు ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## దీప్తి మృతిపై సిబిసిఐడి విచారణ చేపట్టాలి

చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త

విద్యార్థిని దీప్తి మృతిపై ప్రభుత్వం సీబీసీఐడి విచారణ చేపట్టాలని ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఎస్ఆర్ యూనివర్సిటిలో చదువుతున్న విద్యార్థిని మృతి ముమ్మాటికి యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యమన్నారు. విద్యార్థుల జీవితాలతో కొన్ని యూనివర్సిటీలు చలగాటం ఆడుతున్నాయన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని ఇలా మరణించడం విచారకరమన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే కేసు నమోదు చేసి విచారణ చేపట్టి బాద్యులను కఠినంగా శిక్షించాలన్నారు.

# పోస్టల్ పథకాలపై ప్రజలందరూ లబ్దిపొందాలి

-పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్

-గ్రామాల్లో పోస్టల్ పథకాలపై అవగాహన

-16నుండి మార్చి 31వరకు ప్రత్యేక శిభిరాలు



**కాటారం, జనవరి 13, ప్రభాతవార్త**

మంథని పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో కాటారం, మహదేవపూర్ సబ్-పోస్టాఫీస్ పరిధిలో గల బ్రాంచ్ పోస్టుమార్టర్‌ల సమక్షంలో కొత్తపల్లి బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ నందు, పోస్టల్ శాఖలో గల అన్ని రకాల పథకాలు రివవరింగ్ డాపిజిట్ (ఆర్‌డి), సేవింగ్స్ బ్యాంకు(ఎస్‌బి), టర్మ్ డిపాజిట్(టిడి), సుకన్య సమృద్ధి యోజన(ఎస్ఎస్ఏ), పబ్లిక్ ప్రొవిడెంట్ ఫండ్(పిపిఎఫ్), సీనియర్ సిటీజన్ సేవింగ్స్(యస్‌సియస్‌యస్), నెల ఆదాయం స్కీం(యంఐయస్), పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌ల పై అవగాహన కలిగించారు. ఇట్టి పథకాలను ప్రజలకు ప్రతి గడపకు తెలియజేసి వారికి పోస్టల్ ఖాతాలు తెరిచి వారి వ్యక్తిగత అభివృద్ధికి మనవంతు సహకారం పథకాల ద్వారా జనవరి 16వ తేదీ నుండి మార్చి 31 వరకు ప్రత్యేక శిభిరాలు నిర్వహించాలని, ప్రజలందరూ పై స్కీములలో చేరి లబ్దిపొందేలా కృషి చేయాలని సూచించారు. ఇటీవలె మహదేవపూర్ సబ్-పోస్టాఫీసు కింద ఉన్న మద్దులపల్లి బ్రాంచ్ పోస్టాఫీస్ పరిధిలో గల బాల్నే రాజయ్య రెడ్డి ప్రమాదవశాత్తు మరణించగా ఇండియా పోస్ట్ పేమేంట్ బ్యాంకు ద్వారా ప్రమాద భీమా పొందిన అతని కుటుంబ సభ్యులకు రూ.10లక్షలు అందజేసేలా కృషి చేసిన మద్దులపల్లి బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ నరేష్‌ని పోస్టల్ ఇన్స్‌పెక్టర్ అజారుద్దీన్ శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీర్స్ రాజు, సత్యం, సీనియర్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌లు కిష్టయ్య, మల్లయ్య, సురేష్ రెడ్డి, కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## మల్లయ్య స్మారకార్థం నేడు షెటిల్ టోర్ని

**కాళేశ్వరం, జనవరి 13, ప్రభాతవార్త**



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో సంక్రాంతి సందర్భంగా నేడు లేతకారి మల్లయ్య స్మారకార్థం గ్రామస్థాయిలో షెటిల్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గత క్రీడాకారులు ప్రవేశ రుసుము రూ.200చెల్లించి టోర్నీలో పాల్గొనాలని అన్నారు. ప్రధమ బహుమతి రూ.5016/-, ద్వితీయ బహుమతి రూ.2016/- ఉంటుందని మల్లయ్య కుమారుడు రాజబాపు తెలిపారు.

## నేడు పట్టాభిరామాలయంలో గోదా కళ్యాణం

**గణపురం, జనవరి 13, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయంలో నేడు ఆదివారం ఉదయం 10గంటలకు గోదాదేవి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్దన్ గౌడ్ తెలిపారు. గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన దుర్వాసాచార్యులు, గోవర్ధన శ్రీనివాస చార్యులు నిర్వహించనున్నారు. ప్రతి యేడు నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి గోదాదేవి కరుణ కటాక్షాలను పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఆర్టీసి కండక్టర్ కుమార్తె ఎన్నిక

**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**



ఆర్టీసి నర్సంపేట డిపోలో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ సంధ్య కుమార్ బరిగెల తేజశ్రీ ఈ నెల 18 నుంచి చైన్నెలో జరుగభోయే ఖేలో ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైనట్లు తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టిజెఎంయూ) నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు శనివారం మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఖేలో ఇండియా కబడ్డీ సెలక్షన్ జజరిగింది. అందులో ఆర్టీసి నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ సంధ్యకూతురు తేజశ్రీ ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరుపున ఆడి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయికి ఎన్నికైనట్లు వేణు తెలిపారు. పరకాల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యాసిస్తున్న తేజశ్రీ ఈ నెల 18 నుండి 21 వరకు చెన్నైలో జరగబోయే ఖేలో ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో ఆడుతున్నందుకు ఇటు డిపో ఉద్యోగులు, అటు ఎల్లూరు రంగంపేట గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## నేడు పాడిపశువుల అందాల పోటీలు



**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

స్థానిక నర్సంపేట పట్టణంలోని శాంతిసేన రైతు సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో జిల్ల ప్రజాపరిషత్ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి కార్యనిర్వహణలో సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఆదివారం 14 జనవరి 2024 రోజున పాడిపశువుల అందాల పోటీలు ఏర్పాటు చేయగా నర్సంపేట డివిజన్ అన్ని గ్రామాల నుంచి పాడిపశువులు జోడెడ్లు ఆవు గేదె గొర్రె పోతు మేకపోతు కుక్క, దూడ, కోడిపుంజు వాటి అందాలను ఈ పోటీలలో పాల్గొనాల్సిందిగా కరపత్రం ఆవిష్కరణతో పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు చిలేవేరు కుమారస్వామి, గౌరవ అద్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, చిలువేరు వెంకటేశ్వర్లు, తౌటి వెంకన్న, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, చిలువేరు కొమ్మాలు, బుర్ర మోహన్‌రెడ్డి, తోట అశోక్ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## వికాస సమితి మండల కార్యదర్శిగా ప్రణిత్‌కుమార్

**నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త**



సమాచార హక్కు వికాససమితి నల్లబెల్లి మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన కనకం ప్రణిత్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై.కృష్ణారెడ్డి ఓ ప్రకటణలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, ప్రగతి కోసం, చట్టబద్ధమైన పాలన కోసం పరిపాలనలో జవాబుదారితనం కోసం ప్రతి పథకంపై పారదర్శకతతో పెంపు కోసం అవినీతి అక్రమాలను అరికట్టడం కోసం అర్హులైన అందరికి విద్యావైద్యం, సంక్షేమం అందించడం కోసం ఈ సమాచార హక్కు వికాస సమితి ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి జరిగే ప్రజా అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అడ్డుకోవడం లాంటి కార్యక్రమాలు చట్టబద్ధంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు చెల్లించిన పన్నులతో చేస్తున్న అభివృద్ధి పనులకు అయ్యే ప్రతి ఖర్చు ప్రతి పౌరుడికి తెలుసుకునే విధంగా చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం వికాస సమితి కార్యదర్శిగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షుడు వై.కృష్ణారెడ్డికి, తనకు సహకరించిన మిగతా మిత్రులకు ప్రణిత్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్కల్‌చెడకు చేరుకున్న రాముడి అక్షింతలు

**చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త**

అయోద్యలోని శ్రీరాముడి అక్షింతలు శనివారం మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చేరుకున్నాయి. ఈ నెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో ఇంటింటికి అందించే శ్రీరాముడి అక్షింతలను గ్రామానికి చేరుకోగా వాటిని ఘనంగా స్వాగతించారు. గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వాటిని పూజా కార్యక్రమం నిర్వహించి ఆలయం వద్దకు చేర్చారు. వీటిని ఇంటింటికి పంపిణి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముత్యం యాకయ్య, పెద్దమ్మల రాజేందర్, పూల్‌సింగ్, బోనగిరి స్వామి, బాదావత్ పెద్దవీరు, వీరస్వామి, కిషన్, నర్సింహా, శ్రీను, వెంకన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ దంపతుల పూజలు

**గణపురం, జనవరి 13, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శనివారం భూపాలపల్లి సిఐ రామ్ నరసింహా రెడ్డి, అలేఖ్య దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి శ్రీ భవాని సహిత గణపేశ్వరునికి అర్చన నిర్వహించారు. అనంతరం సిఐ దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను, ఆశీర్వచనలను అందజేశారు. ఈసందర్భంగా సిఐ దంపతులు గోశాల గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రామమందిరం పేరుతో బిజెపి రాజకీయం

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
హనుమకొండ కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు అయోధ్యలో రామమందిరం ప్రారంభాన్ని బిజెపి రాజకీయం చేస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో తక్కళపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రామమందిరం పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మనోభావాలను బిజెపి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. దేశంలో నిరుద్యోగం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కొరవడి, ఆర్థిక వ్యవస్థ పతనమవుతున్న తరుణంలో వీటి నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు బిజెపి రామజపం చేస్తున్నదని అన్నారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడిదారులకు మాత్రమే ఊడిగం చేస్తూ దేశంలో సంపన్న వర్గాలకు కొమ్ము కాశారని అన్నారు. మరోవైపు పెట్రోల్, డిజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలను పెంచి పేదలపై పెనుభారం మోపారని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన మోడీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకే నాటకాలు ఆడుతున్నారని ప్రజలు బిజెపి, మోడి ప్రభుత్వ నాటకాలు గమనించి రానున్న ఎన్నికలలో తగిన




గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, నాయకులు కొట్టెపాక రవి, దీనా, రాజమణి, బత్తిన సదానందం, కొట్టె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటిలో సంక్రాంతి సంబరాలు

**- తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందిద్దాం పాలకవర్గం**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
సంక్రాంతి పండుగ సందర్భంగా హనుమ కొండ రెడ్ క్రాస్ సొసైటి ప్రాంగణంలో రెడ్ క్రాస్ సొసైటి పాలకవర్గం సభ్యులు తెలంగాణ సంస్కృతిని పరిరక్షించడంలో భాగంగా శనివారం ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీల విజేతలకు మొదటి



బహుమతి జి.దివ్య బిటెక్ రూ. 2,116, రెండవ బహుమతి యస్.వనజ డిగ్రీ విద్యార్థికి 1,116, మూడవ బహుమతి నిహారిక సిహెచ్ పిహెచ్‌డీలకు 516 కన్సోలేషన్ బహుమతులను చంద్రిక, అరుణ, పుష్పలతలకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను మనం పాటిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతి పండుగను పతంగులు ఎగురవేస్తూ, ముగ్గులు వేయడం ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. ముగ్గుల పోటీల కన్వీనర్‌గా చెన్నమనేని జయశ్రీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డా.పి. విజయచందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి.శ్రీనివాసరావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, పొట్టపల్లి శ్రీనివాసరావు, డా.సీహెచ్. సంధ్యారాణి, బిళ్ళ రమణారెడ్డి, బీశెట్టి హరిప్రసాద్, జీవితకాల సభ్యులు ఎడ్ల అశోక్‌రెడ్డి, డా.కే. అనితారెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్‌కు పండుగ కళ

**- ఫుట్‌పాత్ దుకాణాల వద్ద డిమాండ్**
**- వస్త్ర దుకాణాల రద్దీ**
**- కూరగాయలకు అదే డిమాండ్**
**- ఆర్టీసి బస్టాండ్ ప్రయాణికులతో కిటకిట**

**పరకాల- ప్రభాతవార్త**
అన్ని గ్రామాలకు పండుగ కళ సంతరించుకుంది. స్వగ్రామాలకు వస్తున్న ప్రయాణికులతోనూ పండుగ సామాగ్రి కొనుగోలు దారులతోనూ పరకాల పట్టణం కళకళలా డుతోంది. ఇక్కడ ప్రధాన రహదారులతో పాటు మార్కెట్లు రద్దీగా మారాయి. ప్రధానంగా పరకాల, శాయంపేట, నడికూడ, మొగుళ్లపల్లి, రేగొండ మండలాలకు అనువైన ప్రాంతం కావడంతో అధికంగా వస్తున్నారు. ఇక్కడ మార్కెట్ రోడ్డులో ఓ వైపు వస్త్ర దుకాణాలు మరోవైపు కిరాణా సామాగ్రి దుకాణాలు ఉన్నాయి. దీంతో కొనుగోలుదారులు అధికంగా తరలిరావడంతో కిటకిటలాడింది. శనివారం ఉదయం 10 నుంచి రాత్రి వరకు ఇదే రద్దీ కనిపించింది. ఫుట్‌పాత్‌లపై వస్త్రాలు, అలంకరణ సామాగ్రి కొనుగోలు చేసేవారే అధికంగా కనిపించారు. దీనికి తోడు పండుగ కూరగాయాల కోసం మార్కెట్‌కు సుదూర ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల వాసులు అధికంగా వచ్చారు. ఈ సమాగ్రి కొనుగోలు కోసం రోడ్డు పక్కన సాధారణ షాపులనే అధికంగా ఆశ్రయించారు.

**ఆర్టీసి బస్టాండ్‌లో రద్దీ...**

ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులతో రద్దీగా కనిపించింది. సుదూర ప్రాంతాల నుంచి తమ స్వగ్రామాలకు వస్తుండటంతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ఆర్టీసి బస్సులకు ప్రయాణికు తాకిడి అధికంగా కనిపించింది. బస్టాండ్‌కు బస్సు రాగానే ప్రయాణికుతోపులాట చేసుకుంటూ ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది.



**రెడిమెడ్ గాలిపటాలు....**

గతంలో పండుగ వచ్చిందంటే చాలు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు గాలిపటాలు ఎగురవేసే వారు. సందిగా పండుగ జరుపుకునేవారు. ప్రస్తుతం కాగితపు గాలిపటాలు మాయమ య్యాయి. ఇప్పుడు వాటిని స్వయంగా తయారు చేయడం కూడా చిన్నారులకు తెలియని పరిస్థితి వీటికి అనుగుణంగా మార్కెట్‌లో రకరకాల గాలిపటాలు దర్శనమిస్తున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ వంటి చిత్రాలతో పాటు చిరంజీవి, రామ్‌చరణ్, సినిహీరోల ఫోటోలు కలిగిన గాలిపటాలు ఆకర్షిస్తున్నాయి. ఒక్కో గాలిపటం రూ.30 నుంచి రూ. 100 వరకు కొనుగోలు చేస్తున్నారు.

# ఎస్‌జేపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిషన్ హాస్పిటల్ చద్దర్లు, పండ్లు పంపిణి

**ప్రభాతవార్త- బాలసముద్రం:**
సామల జయప్రకాష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహల్, హనుమకొండ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి హనుమకొండ మిషన్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి కూతురు డా.నాయిని



గోదారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, బంక చంద్రశేఖర్, ఎస్సీ డిపార్టుమెంట్ హన్మకొండ అధ్యక్షురాలు తాళ్లపల్లి మేరి, ఐదవ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, బొంత సుజాత, కొంటె సుకన్య, అనిక్త, ఇందిరా, కవిత, స్వరూప, మానస్, బొంత సారంగం, వల్లెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## అంతరించిపోతున్న సంప్రదాయాలను కాపాడుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**



**పరకాల, జనవరి 13, ప్రభాతవార్త**
ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా హిందూ పండుగలు నిలుస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పేర్కొన్నారు. సంక్రాంతి పండగ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి భవన్‌లో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, డాక్టర్ లలితాదేవి, నాగబండి జమునారాణి ముగ్గులను పరిశీలించి ఉత్తమంగా ఎంపికైన ముగ్గులకు బముమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ ధనూర్మాసంలో వచ్చే పండుగ సంక్రాంతి పండుగ అని, ఈ పండుగను సమాజంలో ప్రత్యేకమైన విశిష్టత ఉందని అన్నారు. ఈ ధనుర్మాసంలో మహిళలు ఉదయాన్నే లేచి, ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకొని, ఇంటి ముందు రకరకాల రంగులతో రంగవల్లులు తీర్చిదిద్ది, గొబ్బెమ్మలతో అలంకరించటం మన ప్రాచీన సంప్రదాయం అని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు కల్లాపు చల్లి, ముగ్గులు గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, పిండివంటకాలతో ఎంతో ఆనందాల మధ్య జరుపుకునేది సంక్రాంతి పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, నాగబండి జమునరాణి, డాక్టర్ మంత్రి కేశయ్య, వకులాదేవి, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, మార్క ఉమాదేవి, రఘుపతిగౌడ్, పసుల లావణ్య రమేష్, శనిగరం రజిని నవీన్, దుంపేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోదాదేవి కళ్యాణం

**పరకాల, జనవరి 13, ప్రభాతవార్త**
పరకాల పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం గోదాదేవి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు వెంకటరెడ్డి సమ్మక్క తెలిపారు. ఉదయం 7గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమం, 10 గంటలకు గోదాదేవి కళ్యాణం, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

## 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యీ సతీమణి నీలిమారెడ్డి

**ప్రభాతవార్త- బాలసముద్రం:**
ఎల్ఎన్ఎస్ ఎంటర్ప్రైజెస్ లక్ష్మి నరసింహ బిల్డింగ్ మేటిరియల్స్, మైన ట్రాన్స్‌పోర్టు, చంద్ర వాటర్ సప్లయర్, శ్రీలక్ష్మినరసింహ రియల్ ఎస్టేట్ బిల్డర్స్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్



పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సతీమణి నాయిని నీలిమారెడ్డి ప్రజాభవన్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజా భవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూతూరు డాక్టర్ నాయిని గోదారెడ్డి, అల్లుడు విష్ణువర్ధన్‌రెడ్డి, హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, బండారి జనార్ధన్ గౌడ్, బంక చంద్రశేఖర్, ఎస్‌సి డిపార్టుమెంట్ హన్మకొండ అధ్యక్షురాలు తాళ్లపల్లి మేరి, 5వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, బొంత సుజాత, కొంటె సుకన్య, అనిక్త, ఇందిరా, కవిత, స్వరూప, మానస్, బొంత సారంగం, వల్లెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు బస్టాండ్‌లో పురుషుల అవస్థలు

**బహిర్భూమికి వెళ్లాలంటే లేని సౌకర్యం**
**స్త్రీలకు మరుగుదొడ్డి ఏర్పాటు చేసి పురుషులకు ఏర్పాటు చేయక చేతులు దులుపుకున్న ఆర్టీసీ**
**గత 4 నెలలుగా ఆర్టీసీ ప్రయాణీకుల అవస్థలు**

**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** ములుగు బస్టాండ్‌లో పురుషులు ఒకటికి రెండుకు (బహిర్భూమికి) పోవాలంటే సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత మరుగుదొడ్లను తొలగించిన వాటి స్థానంలో



కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. సదరు కాంట్రాక్టర్ పనులు సైతం వేగవంతంగా చేపడుతున్నారు. అయితే కొత్త మరుగు దొడ్లు అందుబాటులోకి వచ్చే వరకు స్త్రీలకు, పురుషులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రయాణీకుల నుండి విమర్శలు వస్తున్నాయి. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం తో నానా అవస్థలు పడుతున్నామని పురుష ప్రయాణీకులు పేర్కొంటున్నారు. మహిళలకు ఇబ్బంది కలుగకూడదనే మంచి ఉద్దేశ్యంతో కేవలం స్త్రీలకు ఇబ్బందులు కలుగకుండా తాత్కాలిక మరుగుదొడ్డి ఏర్పాటు చేసి పురుషులకు మరుగుదొడ్డి ఏర్పాటు చేయలేదు. ప్రధానంగా గత మూడు రోజుల నుండి సంక్రాంతి పర్వదినం కారణంగా నిత్యం వేల సంఖ్యలో ప్రయాణీకులు రాష్ట్ర నలుమూలల నుండి ములుగు ప్రాంతానికి వస్తున్నారు. ప్రయాణీకులు బస్టాండ్‌లో మల మూత్ర విసర్జన చెద్దామంటే స్త్రీలకు సౌకర్యం కల్పించిన ఆర్టీసీ పురుషులకు మాత్రం సౌకర్యం చేయకపోవడంతో వారి అవస్థలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పురుషులకు కూడా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# రామప్పను సందర్శించిన ఎమ్మెల్సీ, పీఆర్టీయు రాష్ట్ర నాయకులు

**రామప్ప దేవాలయం అద్భుత కట్టడం**
**పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి**
**పీఆర్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.కమలాకర్ రావు**
**మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మాజీ రాష్ట్ర బాధ్యులు చెన్నకేశవరెడ్డి**

**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** రామప్ప దేవాలయం ఒక అద్భుత కట్టడమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 33 జిల్లాల తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌లు శనివారం రామప్ప దేవాలయానికి వచ్చి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ తో పాటు పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిని, వివిధ జిల్లాల సంఘ బాధ్యులను పీఆర్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పెండ్యాల సత్యేంద్రం, వెంకటాపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోకిల శ్రీరంగం, అడిచర్ల రాజయ్యలు వారిని సాదరంగా ఆహ్వానించి దేవాలయంలో పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి దేవాలయం గురించి, శిల్ప కళా సంపదను వివరించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన రామప్ప దేవాలయంలో అద్భుత పరిచే శిల్ప కళా సంపద ఉందని, ఇది ఒక అద్భుత కట్టడమని వారు తెలిపారు. రామప్పకు యునెస్కో గుర్తింపు రావడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దేవాలయం సందర్శన నిమిత్తం నిత్యం వేలాది మంది విద్యార్థులు వస్తున్నారని, ఈ ప్రాంతం ఒక హిస్టారికల్ ఎన్సైక్లోపీడియా అని వారు తెలిపారు.

# మంత్రి సీతక్కతోనే ములుగు అభివృద్ధి

**ఇచ్చిన మాటకు కట్టుబడి సిఎం రేవంత్ రెడ్డి**
**ఆరు గ్యారంటీ స్కీములను అమలు చేస్తున్నారు.**
**బిఆర్ఎస్ వైఫల్యాలతో ప్రజలు ఇబ్బంది పడ్డారు**
**యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధం రాఘువేందర్ రావు**

**వెంకటాపూర్, జనవరి 13, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు



సంక్షేమ శాఖా మాత్యులు డా. దనసరి అనసూయ సీతక్క తోనే ములుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని యూత్ కాంగ్రేస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధం రాఘవేందర్ రావు అన్నారు. కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ స్వర్గీయ సిద్ధం రాజయ్య కుమారుడు యూత్ కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధం రాఘవేందర్ రావు వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రభాతవార్తతో మాట్లాడారు. కాంగ్రేస్ పార్టీ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ములుగు జిల్లాలో మంత్రి సీతక్క నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటి నెరవేర్చుతున్నారని, అందులో భాగంగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన తెలిపారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయని యూత్ కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధం రాఘవేందర్ రావు పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే కరెంటు అధికారుల లక్ష్యం

**-మండల వ్యాప్తంగా ఎక్కడ సమస్య ఏర్పడినా అక్కడ పరిష్కరించడం**
**-నిత్యం కరెంటు సమస్య రాకుండా సేవలందిస్తున్న తాడ్వాయి ట్రాన్స్‌కో అధికారులు**

**మేడారం, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా గడిచిన నెల రోజులుగా తాడ్వాయి ట్రాన్స్ కో అధికారులు, సిబ్బంది ఎక్కడ సమస్య ఏర్పడితే అక్కడికి వెళ్ళడం, సమస్యను పరిష్కరించడం జరుగుతుంది. ఈ క్రమంలో ట్రాన్స్ కో ఏఈ వేణుమాధవ్ ఆద్వర్యంలో లైన్‌మెన్ సతీష్‌కుమార్, సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, ఏఎల్ఎం హరీష్‌కుమార్, రాజు, ఎస్.ఎల్లయ్య, గ్రామాల వారీగా వెళ్ళి కరెంటు సమస్యను పరిష్కరిస్తున్నారు. రంగాపురం, నర్సాపురం గ్రామాలలో ట్రాన్స్‌ఫారం పనిచేయకపోతే మరమ్మత్తు పనులు చేపట్టారు. అంతేకాకుండా ఈ మధ్య కాలంలో మండల స్థాయి లైన్‌మెన్‌లకు ఆధునిక పరంగా మెరుగైన శిక్షణ ఇచ్చారు. పొల్లాల్లోని ట్రాన్స్‌ఫార్మర్‌లు పాడైపోయి పనిచేయకుంటే వాటిని యజమానులు



తీసుకుని వెళ్ళి బయట షాపుల్లో మరమ్మత్తులు చేయించకుండా అయ్యే మరమ్మత్తు పనులను కరెంటు అధికారులు చేస్తున్నారు. జిల్లా ట్రాన్స్ కో అదికారి ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు, సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నారు.

# ములుగు వార్త

## కోటంచ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

**సీతక్క గెలుపుకు మొక్కు చెల్లించుకున్న ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి**

**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** ములుగు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క గెలిస్తే వచ్చి మొక్కు చెల్లించుకుంటానని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి అసెంబ్లీ ఎన్నికల ముందు రేగోండ మండలంలోని కోటంచ లక్ష్మీనర్సింహ స్వామి గుడిలో



అసెంబ్లీ ఎన్నికల ముందు మొక్కుకున్నాడు. అనుకున్నట్లుగానే సీతక్క ఎమ్మెల్యే గెలువడం, కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం, సీతక్కకు మంత్రి పదవి రావడంతో శనివారం ఆయన తన తండ్రి మామిడిశెట్టి స్వామితో కలిసి కోటంచ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## సీతారామంజనేయ స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం



**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ములుగులోని మారుతీనగర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం లో వైభవంగా గోదాదేవి కళ్యాణం శనివారం కన్నులపండుగగా జరిగింది. వేద పండితులు డా. సముద్రాల శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు పొడిశెట్టి శేషాచార్యులు శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ప్రతి ఏడాది గోదాదేవి రంగనాయక స్వామి వార్ల కళ్యాణం లోక కళ్యాణంలో భాగంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేందుకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్, కొత్తపల్లి బాబురావు, శంకేశి జగదీష్, పల్లవి, ఓదెల రమేష్, సరళ, కాపిడి సంపత్, తోట రాధ, సూర కమల, జెల్ల కావేరి, ముత్తయ్య, విజయ, రంజిత్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లిలో క్రికెట్ ప్రీమియం లీగ్ పోటీలు

-ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నాగరాజు

హసన్‌పర్తి, ప్రభాతవార్త :

హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి గ్రామంలో శనివారం క్రికెట్ ప్రీమియం లీగ్ పోటీలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. చిర్రా చేరాలు జయలక్ష్మి స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్, పతాంగుల పోటీలను స్థానిక మడిపల్లె సర్పంచ్ చెర్ర సుమలత, విజయ్‌కుమార్‌లో నిర్వహించడం యువతకు ప్రేరణగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లోని యువత శారీరక, మానసిక ప్రశాంతతకు అధిక ప్రాముఖ్యత ఇస్తూ క్రీడల్లో పాల్గొనాలని సూచించాడు. అదే విధంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా మద్యానికి దూరంగా ఉండాలని కోరారు. పోటీలలో పాల్గొని ప్రతి యువకుడు తమ తమ గ్రామాల్లోని యువకులకు ఆదర్శంగా నిలుస్తూ, గ్రామాల్ని ఆదర్శ గ్రామాలుగా చేసుకోవాలని కోరాడు. ప్రతి



సంవత్సరం క్రమం తప్పకుండా నియోజకవర్గ పరిధిలో క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపాడు. తప్పకుండా నియోజకవర్గ పరిధిలో క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగళి వెంకటరామ్ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, పెంబర్తి గ్రామ సర్పంచ్ జోరుక పూల కుమార్, గ్రామ యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# వైభవంగా గోదారంగ నాయకుల కళ్యాణం

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదారంగనాథుల కళ్యాణం వైభవంగా జరిగింది. తిరుప్పావై ధరూర్ మాస ఉత్సవంలో భాగంగా గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు–సరోజన దంపతులు, ఆలయ కమిటి నిర్వహకులు మహాజన్ నరసింహులు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. కాగా పట్టణ మహిళలు, భక్తులు హాజరై కళ్యాణ వేడుకలను తిలకించారు. కాగా ఆలయ పురోహితులు స్వామి వారి కళ్యాణాన్ని వేదమంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాదీ మేనేజర్ మహదేవ్, మంచాల రవీంధర్, గంగాధర్, దొంతుల రాజ్‌కుమార్, సుతారి అంజయ్య, మహాజన్ శివకుమార్, వెంకట్, రాములు, దొంతుల శివకుమార్, గంగుల మురళి, భక్తులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శనివారం



గోదాదేవి రంగనాయకుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అతిపురాతనమైన శ్రీలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలోని కళ్యాణ మండపంలో వెంకటేశ్వర స్వామి, గోదాదేవి అమ్మవార్లకు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో కళ్యాణాన్ని వేదమంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గోదాదేవి, వెంకటేశ్వరస్వామి ఎదుర్కోలు కార్యక్రమం, గ్రామంలో పల్లకిసేవ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ళ హేమలత దేవేంధర్, విడిసి సభ్యులు నేరేళ్ళ గజేంధర్, ఏనుగు చిన్నభూమయ్య, బోడ రమేష్, ఇల్లెందుల తిరుమాలాచారి, గోపిడి లక్ష్పతిరెడ్డి, సింగరాజు, మరిగడ్డ శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## సదాశివపల్లి చౌరస్తావద్ద జంక్షన్ ఏర్పాటు చేస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సదాశివపల్లి గ్రామ బస్టాండ్ వద్ద జంక్షన్ ఏర్పాటు చేయనున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం సదాశివపల్లి స్టేజీ వద్ద ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చౌరస్తాలో జంక్షన్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికలకు ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి చౌరస్తాలో జంక్షన్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ముందుగా మున్సిపల్ కమీషనర్, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సదాశివపల్లి స్టేజీ వద్ద స్థల పరిశీలన చేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుపతి, ఎండి.ఇర్ఫాన్, సురేష్, మున్సిపల్ అధికారులు డీఈ, ఏఈ పాల్గొన్నారు.

## ఇంటింటా అయోధ్య పూజిత అక్షింతల వితరణ



గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరామచంద్ర మూర్తి పూజిత అక్షింతలను శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఇంటింటా అందచేశారు. భక్తిశ్రద్ధలతో తరలివెళ్లి ఇంటింటా అక్షింతలను అందించారు. మహిళలు మంగళహారతులతో అక్షింతలను స్వీకరించారు. కార్యక్రమంలో జై శ్రీరాం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్తిదారుల సంఘం అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ఎన్నిక

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని ఆడ్తిదారుల సంఘ భవనంలో శనివారం నిర్వహించిన అడ్తిదారుల సంఘం ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షునిగా గుత్తి కుమార్, కోశాధికారిగా నవీన్‌లను అడ్తిదారులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ అడ్తిదారుల సమస్యల పరిష్కారం కోసం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో గతంలో కృషి చేసానని, నాపై నమ్మకంతో మూడోసారి అధ్యక్షునిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యావాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో, ఈ బాధ్యతను విస్మరించకుండా, రాబోయే రోజులలో అడ్తిదారులకు ఏ సమస్య వచ్చిన ముందుండి వాటిని పరిష్కరించడం కోసం ప్రయత్నిస్తానని రాజేశ్వర్‌రావు హామీ ఇచ్చారు. అనంతరం ఎన్నికైన పలువురిని అడ్తిదారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అడ్తిదారులు పలువురు పాల్గొన్నారు.

## మెల్విన్ జోన్స్‌కు ఘన నివాళి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను స్థానిక లయన్స్ క్లబ్, కోటి నవదుర్గా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్ మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ అనబడే ఒక్క వ్యక్తితో ప్రారంభమైన లయన్స్ క్లబ్ సేవా సంస్థ 1.4మిలియన్ల సేవకులతో ప్రపంచ వ్యాప్తంగా నిత్యం సామాజిక సేవలను చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కుందారపు మహేందర్, కోశాధికారి కొండబత్తిని అనంతకృష్ణ ప్రసాద్, మహిళా క్లబ్ కార్యదర్శి కుందారపు ప్రేమలత, సీనియర్ నాయకులు గంద్ర దిలీప్‌రావు, గుంటుక చంద్రప్రకాష్, అల్లాడి ప్రవీణ్, రామ్‌నారాయణ, ఉషాకిరణ్, చాప కిశోర్, మంచాల జగన్, ఏలేటి లక్ష్మారెడ్డి, కనపర్తి శ్రీనివాస్, పడాల నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని 16వ వార్డులో అయోధ్య రామయ్య అక్షింతలను శనివారం పంపిణీ చేశారు. స్థానిక అతిపురాతనమైన ఆలయం శ్రీమహదేవస్వామి ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ బలిజ పద్మరాజరెడ్డి మాట్లాడుతూ రామజన్మభూమి అయినా అయోధ్యలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఈ నెల 22న వి గ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఉందని, భారతదేశంలోని ప్రతి ఇంటికి రామయ్య అక్షింతలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గెల్లె గంగాధర్, కట్క్యూరి లక్ష్మీనారాయణ, చిరుమల్ల ధనుంజయ్, గట్ల శివకుమార్, గంగుల రాజ్‌కుమార్, రవికుమార్, వినోద్, శ్రావణ్, వంశీ, మహేష్, విక్రమ్, శివప్రసాద్, సచిన్, చిరంజీవి మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటా అయోధ్య పూజిత అక్షింతల వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరామచంద్ర మూర్తి పూజిత అక్షింతలను శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఇంటింటా అందచేశారు. భక్తిశ్రద్ధలతో తరలివెళ్లి ఇంటింటా అక్షింతలను అందించారు. మహిళలు మంగళహారతులతో అక్షింతలను స్వీకరించారు. కార్యక్రమంలో జై శ్రీరాం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న సంక్రాంతి కళలు

**-పండుగ సమీపిస్తున్నా**

**కనిపించని జానపద కళాకారులు**

పరకాల- ప్రభాతవార్త:

గతంలో సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఇంటి ముందు గొబ్బెమ్మలు, రంగవల్లులు, హరిలోరంగా హరి అంటూ హరిదాసులు, అయ్యవారికి దండం పెట్టు, అమ్మవారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దులతో ఆటగాళ్ల చేయించే విన్యాసాలు, శంభో శంకర అంటూ సందడి పల్లెల్లో నెలకొనేది. గ్రామాలలో పండుగకు ముందే s సంక్రాంతి కళలతో ఆనందంగా గడిపే వారు. కళల లోగి ళ్ళుగా భావించే సంక్రాంతి పండుగ సమీపిస్తున్నా జానపద కళాకారులు జాడ కనిపించడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో సంక్రాంతి కళల వాతావరణం తప్పిపోయింది. తెలుగువారి అచ్చకల పండుగ సంక్రాంతి కళతప్పిపోయింది. సంక్రాంతి వేళ పల్లెలు బోసిపోతున్నాయి. ప్రసార మాధ్యమాలు, స్మార్టు ఫోన్లు, కంప్యూటర్ రాకతో జానపద కళాకారులు ఆదరణ తగ్గింది. దీంతో గంగిరెద్దులు వారు, హరిదాసులు తదితర కళాకారులు ఆదరణ తగ్గింది. దీంతో గంగెద్దుల వారు, హరిదారులు తదితర కళాకారులు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను అన్వేషిస్తున్నారు. ఆయా వర్గాలలోని వారు కొంతమంది పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి మరి కొందరు భవన నిర్మాణ కూలీలుగా, ఇతర పనులకు వెళుతుండగా వయసు మీద పడిన వారు చేస్తున్న వృత్తిపై మమ కారం ఉన్నవారు ఇప్పటికి అక్కడక్కడ గ్రామా లలో, పట్టణాలలో గంగెద్దులతో తిరుగుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గంగెద్దులు కళాకారులు, జానపద కళాకారులు స్థానికంగా ఉండకుండా ఇతర ప్రాంతాలకు తిరుగుతూ ఉండటం వలన ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు కూడా దూరం అవుతున్నాయి. ఒకప్పుడు గ్రామాలలో మంచి పంటలు పండటం పక్కవారికి సాయం చేయాలన్న తలంపుతో ఉండేవారని, ఆరోజుల్లో ఏ ఇంటికి పోయినా ఏదో ఒకరకంగా సాయం చేసే వారని, ప్రస్తుతం ఈ రోజుల్లో ఇంటి దగ్గరికి వెళితే గదురుకుంటున్నారని పలువురు కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనప్పటికి ప్రస్తుతం సంక్రాంతి పండుగ రోజు ముందు ప్రతి గ్రామంలో ప్రదర్శనలు కనుమరుగయ్యాయి.

# సిపిఐ కాలనీలో ముగ్గుల పోటీ

**బహుమతులు అందించిన దొంతి**

నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త

పట్టణంలోని సిపిఐ కాలనీ నివాసిత ప్రాంతాల్లో భారత జాతీయ మహిళా సమైఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత ఆధ్వర్యంలో అందాల ముగ్గుల పోటీ నిర్వ హించారు. ముఖ్య అతిథిగా స్థానిక నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముగ్గులపోటీలో పాల్గొని 50 మంది మహిళలకు బాలికలను అభినందిస్తూ విజేతలుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్థానికంగా సిపిఐ కాలనీలో నివాసం ఏర్పరచుకొని పలు అనేక రకాల ఇబ్బందులతో జీవితాలు కొనసాగిస్తున్న గుడిసె వాసులకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు కట్టుకునే ఏర్పాట్లు కల్పిస్తూ పలు రకాల ఇబ్బందులతో పరిష్కారం చేస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు విజేతలు ఐత శ్రీకళా, గడ్డం సంతోష, బోల్ల స్రవంతి, చిలుక కోమలకు మొదటి బహుమతి ద్వితీయ, తృతీయ పంజాల చంద్రమౌళి చిత్రపటంలో శీల్డు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయగా నేదునూరి జ్యోతి పంజాల రమేష్, తోట చంద్రకళ తాళ్లపల్లి రాయల అక్కపెల్లి రమేష్, గడ్డం యాకయ్య, కందిక చెన్నకేశవులు, విజయపురం గోవర్ధనచారి, వీరునాయక్, గడ్డం నాగరాజు, ఇల్లందల సాంబయ్య, దేవపాల రాష్ట్రం జిల్లా డివిజన్ అన్ని



మండలాల నుండి నాయకులు పాల్గొన్నారు.

# కూలీ పనులకు వచ్చి, అనంత లోకాలకు

**-అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టిన బైక్**

**-నాంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటన**

**-మూడు నెలలుగా తాడ్వాయిలో కూలీ చేస్తున్న యువకులు**

**-ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం, మరొకరు వరంగల్ ఎంజీఎంకు తరలింపు**

**-కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

మేడారం, ప్రభాతవార్త :



కూలీ పనుల కోసం వచ్చిన యువకులు మండల కేంద్రం నుండి గంగారం గ్రామానికి వచ్చారు. మోటార్ బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీ కొన్న దుర్ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మరొకరు సీరియస్‌గా ఉండగా అంబులెన్స్‌లో ఎంజీఎంకు తరలించారు. గ్రామస్తుల కథనం ప్రకారం తాడ్వాయి మండల కేంద్రంలోని సహకార సంఘం భవనానికి రంగులు



వేసేందుకు శ్యాంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన వంశీ, పవన్, మరొక యువకుడు ముగ్గురు కలిసి వచ్చారు. మూడు నెలల కాలంగా ఈ భవనానికి రంగులు వేస్తున్నారు. ఉన్నట్టుండి శుక్రవారం మధ్యాహ్నం బైక్‌పై గంగారం వెళ్ళారు. ముఖ్యమైన పనులు చూసుకుని తిరిగి ప్రయాణమయ్యారు. రాత్రి కావడంతో తాడ్వాయి సమీపంలోని నాంపెల్లి వద్దకు రాగానే బైక్ అదుపు తప్పి వేగంగా నడపడం మూలంగా చెట్టును ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికి అక్కడే చనిపోయారు. బైక్‌పై వెనుక కూర్చున్న యువకుడికి తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఎంజీఎంకు పంపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయం తెలువగానే పత్తిపాక గ్రామానికి చెందిన కుటుంబసభ్యులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. శనివారం ఉదయం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారంలోకి సామాజిక ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యులు సంఘటన జరగడంతో మృతదేహాలపై పడి బోరున విలపించసాగారు. పొట్టకూటి కోసం వచ్చిన తమ కుటుంబసభ్యులు ఈ విదంగా దుర్మరణం చెందారని రోధించ సాగారు. బైక్ అతివేగంగా వెళ్ళడమే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, బైక్ నడిపే ప్రతి ఒక్కళ్ళు వేగాన్ని తగ్గిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చునని పోలీసులు పదే పేద చెప్తున్నారు.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి

తొర్రూరు,జనవరి 13,ప్రభాతవార్త

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పాటిమీద ఆలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు,అయ్యప్ప మాలధారుడు సోమ రాజశేఖర్ నారీకేల (18వ) ఇరుముడి కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని,అయ్యప్ప మాల ధారణతో భక్తితో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ ల అమలు దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీలు అందే విధంగా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. పాలకుర్తి సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి త్వరితగతిన అభివృద్ధి అయ్యే విధంగా చొరవ చూపుతామని అన్నారు.



## ఒగ్గు కళాకారుల సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

రఘునాథపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :



ఒగ్గుల సంక్షేమ సంఘం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కోడూరులో శనివారం ఒగ్గు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక గుర్తింపునిచ్చి వారి అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. ఒగ్గు సంక్షేమ సంఘం కోసం నిధులు కేటాయించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఇప్పటికే లింగాలఘణపురం, రఘునాథపల్లి మండలాల్లో కమ్యునిటిహాల్ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందని, కోడూరులో నిర్మిస్తున్న కమిటీ హాల్ అసంతృప్తిగా ఉందని, మరిన్ని నిధులు కావాలని గ్రామస్తులు కడియం దృష్టికి తీసుకెళ్లగా రూ.2లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకేంద్రమైన జనగామలో కళాకారుల భవన నిర్మాణం చేపట్టి చుక్కసత్తయ్యపేరు నామకరణం చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరుణాకర్, ఒగ్గు కళాకారుల రాష్ట్ర కార్యదర్శి రవి, నాయకులు ఎం.రాంబాబు, ఎం.లక్ష్మయ్య, శ్రవణ్‌కుమార్, గట్టయ్య, ధర్మయ్య, పాపయ్య, యాదయ్య, జి.సిద్దులు, జి.రాజు, ఒగ్గు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

పాలకుర్తి, జనవరి 13 ప్రభాతవార్త :



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలో యువచైతన్య యూత్ అధ్యక్షుడు ఎడవెల్లి సోమేశ్వర్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని వీరి కోరిక మేరకు క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడి వారిని ఉత్తేజపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతహాగా తాను క్రీడాకారుడినేనని, కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో ప్రథమ బహుమతి తనకే వచ్చేదన్నారు. క్రీడలు మానసికంగా ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు శరీర ధృఢత్వానికి దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యువచైతన్య యూత్ సభ్యులు జిల్లాల నుంచి విచ్చేసినకబడ్డీ క్రీడాకారులతోపాటు జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, గ్రామపార్టీ అధ్యక్షులు కడుదుల కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో 'వార్త' క్యాలండర్ ఆవిష్కరణ

గంగారం, జనవరి 13, ప్రభాతవార్త

'వార్త' జాతీయ దినపత్రిక రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలండర్‌ను గంగారం మండల కేంద్రంలో ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ 'వార్త' దిన పత్రిక 25 సంవత్సరాలుగా తన ప్రస్తానాన్ని విజయవంతంగా కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ వాటిని వెలుగులోకి తెస్తున్న వార్త కథనాలు పరిష్కారాన్ని చూపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం రిపోర్టర్ కూనూరు అశోక్, పాఠకులు ఈసం రాజేశ్వర్, కుంజ రామస్వామి, హైమద్, కన్నయ్య, దీపక్ పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా జరభద్రం

## ఇన్సెపెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్

సంక్రాంతి పండుగ సందర్భంగా చాలామంది తమసొంత గ్రామాలకు గాని, పట్టణాలకు గాని ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ముందుస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మట్టెవాడ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు మండల ప్రజలు పలు సూచనలు చేశారు. ఊరికి వెళ్లే వారు వారి ఇంట్లో బంగారు నగలు నగదు ఉంటే వాటిని బ్యాంకులాకర్లలో భద్ర పరుచుకోవడం క్షేమం లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలని, అలాగే ఊరు వెళ్తున్నపుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను డిక్కిలో కారుల్లో పెట్టడం చేయరాదని సూచించారు. ద్విచక్ర వాహనాలతో పాటు కారును ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలని బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతో పాటే తీసుకెళ్లాలి. ముఖ్యంగా గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. విలువైన విషయాలను ఇతరులకు ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో



పాటు వీల్ లాక్ వేయాలని ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుని వాచ్‌మెన్ లేదా సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా సిసి కెమెరాలను ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచైనా ప్రత్యక్షంగా చూసుకునే వీలు ఉంటుంద న్నారు. ప్రజలు ఇండ్లలో నుంచి బయలుదేరే ముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం వల్ల షార్టు సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు పాటించా లన్నారు. ప్రజలు తమ ప్రాంత ంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలని తమ ప్రాంతం పరిధిలోని పోలీసు స్టేషన్ ఫోను నెంబర్ ఇతర అధికారుల నెంబర్లు ప్రజలు తమ సెల్‌ఫోనులు తప్పని సరిగా ఉంచుకోవాలన్నారు. అనుమా నస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికపై 100 డయల్‌కు గాని సంబంధిత పోలీసు అధికారులకు గాని సమాచారం ఇవ్వాలని కోరారు. రోడ్డు నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ ప్రశాంతంగా, క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకుని సంతోషాల నడుమ పండుగ జరుపుకోవాలని ప్రజలు పోలీ సులతో సమ న్వయంగా సహకరిస్తే చోరీలు నియ ంత్రించ వచ్చున్నారు. సంతోషకరమైన పండుగను ముందస్తు జాగ్రత్తలతో ఎలాంటి అవాంఛ నీయమైన సంఘటనలు లేకుండా జరుపుకోవాలని కోరుకుంటూ అందరికీ సిఐ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ భూములు కాపాడుకోవడం మనందరి బాధ్యత

## అడిషనల్ డైరెక్టర్ వెంకన్న

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్

గ్రేటర్ వరంగల్ మహానగర పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములను అన్యాక్రాంతం కానివ్వకుండా వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వ అధికారులతో పాటు మనందరి బాధ్యత అని జిడ్ల్యుఎంసి అడిషనల్ డైరెక్టర్ వెంకన్న అన్నారు. జిడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ఇటీవల హన్మకొండ గోపాల్‌పూర్ చెరువు వద్ద భారీ బందోబస్తు మధ్య తొలగించిన గుడిసెల వాసులు అడిషనల్ డైరెక్టర్‌ను గుడిసెల తొలగింపుపై సంప్రదించగా అందుకు ఆయన వారికి వివరణ ఇస్తూ ప్రభుత్వ భూములతో పాటు చెరువు శిఖం భూములను అనధి కారికంగా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం ముఖ్యంగా గుడిసెలు వేసుకోవడం చట్ట



విరుద్ధమని ఈ విషయంపై చెరువుల పరిరక్షణ సమితి వారి ఫిర్యాదుల మేరకు ఉన్నతాధికారుల అదేశాలతో గుడిసెలను తొలగించడం జరిగిందని, ఇందులో ఎటువంటి రాజకీయ ఒత్తిళ్ల లేవని నిర్వాసితుల కమిటీ వ్యక్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పేర్కొన్నారు.


# ఐలోని మల్లన్న దండాలో...

**మొదటి పేజి తరువాయి :**

ఉదయం తెల్లవారు జామున భక్తులు ఆలయానికి చేరుకొని విడిది చేశారు. వేకువ జామునే అర్చకులు స్వామివారికి మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్ధతిలో అబి ్షేకాలు స్వామివారి కల్యాణం,రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పట్నాలు వేసి బోనం వండి భక్తిశ్రద్ధలతో మల్లన్నకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని ఒడి బియ్యం,వస్త్రాలు,ముత్తెదు సామగ్రి ముట్టజెప్పారు.ఒగ్గు పూజారులు పట్నాలు వేసి పూర్వీకులను స్తూతించారు. బోనాలపై దీపాలు వెలుగించి శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు.ఆలయ పరిసరాలు భక్తజనంతో పొటెత్తింది.భక్తుల దర్మనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

**స్వామివారికి ప్రత్యేక పూజలు...**

స్వామివారికి ఒగ్గుపూజారుల మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్దతిలో అర్చకులు నూతన వస్త్రాలంకరణ,విఘ్నేశ్వరపూజ,పుణా ్యహవాచనవ



ు,ధ్వజా రోహణం,మహాన్యాసపూర్వక,ఏకాదశ



రుద్రా భిషేకము,మహానివేదన,నీరాజన మంత్ర పుష్పం తీర్ధప్రసాద వితరణ నిర్వహించారు.

**మంత్రి ఆదేశాలు బేఖాతారు చేసిన అధికారులు...**

ఐనవోలు నుండి ఇల్లంద గ్రామానికి వేళ్లే రహదారి గుంతల మాయమైంది.సాక్షాతు ్త దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఇటీవల వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐనవోలు నుండి ఇల్లంద గ్రామానికి వేళ్లే రహ దారికి మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. కాగా జాతర శనివారం ప్రారంభం అయినప్పటికి అట్టి రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టకుండా మంత్రి ఆదేశాలను అధికారులు పెడచెవిన పెట్టి వ్యవహరి ంచడం పట్ల వారి నిర్లక్ష్యపుతీరు స్పష్టంగా కనిపిస్తుంది.

**విధుల్లో ఆయా శాఖల అధికారులు...**

రెవెన్యూ,ఎక్సై జ్,వైద్య,ఆర్‌డబ్యూఎస్,పోలీస్ శాఖల అధికారులు జాతరలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా డిసిపి పులిగిళ్ల రవీందర్, మాము నూర్ ఏసిపి చిర్ర సతీష్‌బాబు నేతృత్వంలో సీఐ శ్రీనివాస్,ఎస్సై గైకడి అనిల్‌కుమార్ జాతర నిర్వహణను పర్యవేక్షించారు.

**మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు...**

వర్ధన్నపేట ఎమ్మెలే ్య కెఆర్ నాగరాజు స్వామి వారిని దర్శించుకున్నారు.ఎమ్మెల్యేను ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నాక ఎమ్మెల్యేతో పాటు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులకు శేషవస్త్రాలు బహుకరించి తీర్ధప్రసాదాలు అందజేశారు.నూతన ఉతవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు.అనంతరం ఆర్డీసీ బస్ స్టాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. జాతరలో భక్తులకు ఇబ ్బ ందులు కలుగ కుండా అన్ని ఏర్పాట్లు చేసే విధంగా అధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించామన్నారు. నూతన ఉత్సవ కమిటీని నియమించామని వారు భక్తులకు అం దుబాటులో ఉంటు సేవ చేస్తారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్రకు



వచ్చి నప్పుడు స్వామివారిని దర్శించు కుంటా రన్నారు. విఐపిలు సైతం టికెట్ తీసుకొని స్వామి వారిని దర్శించు కోవాలని ఎమ్మెల్యే కోరారు. కార ్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్,అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్,హైకోర్టు సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు,కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ బొల్లెపలి ్ల మధుగౌడ్,నాయకులు యాకర సాంబయ్య, రావుల రవికుమార్,ఎండి రహీం పాషా ఎండి రఫీ,బొమ్మినేని రాకేష్‌రెడ్డి,ఉత్స వ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

వరంగల్ వార్త

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



వరంగల్‌లోని నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల సిల్వర్ క్రాస్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మోక్షరామం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీరామ శ్రీనివాస్ గుండెపోటుతో గత కొద్ది రోజుల క్రితం మృతిచెందగా విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు.

# గీతా భవన్‌లో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్



వరంగల్ నగరం చౌరస్తాలోని అత్యంత ప్రాచీన ప్రసిద్ధి గాంచిన గీతా భవన్‌లోని వెంకటేశ్వర స్వామికి విశిష్టమైన ధనుర్మాసంలో భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా ధనుర్మాస ఉత్స వాలు నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా శనివారం వేద పండితులు, ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో కుడారై ఉత్సా హంతో పాటు ధనుర్మాస శాత్తుమరై గోష్ఠి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని భజనలు చేశారు. అనంతరం అర్చకులు వారికి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# వ్యాది నిరోదక టీకాల కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్యాధికారులు

మహబూబాబాద్,జనవరి13,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అంబరీష ఆదేశాల మేరకు వ్యాది నిరోదక టీకాల కేంద్రాలైన అద్దాల తండా, సబ్‌సెంటర్ గుమ్మ నూరు, యుపిఎస్‌సి మహబూ బాబాద్ కేంద్రాలను శనివారం



కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాసలు తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణార్జునరావు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్స రాలలోపు అందరికి వ్యాది నిరోదక టీకాలు ఇప్పించాలని, ఇచ్చిన టీకాలన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలందరిని 12వారాల్లోపు నమోదు చేయాలని, అసంక్రమిత వ్యాదులైన బిపి, షుగర్, క్యాన్స ర్‌పై 30సంవత్స రాల పైబడిన వారందరిని స్క్రీనింగ్ చేసి త్వరగా గుర్తించి మందులు అందజేయాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్‌సెంటర్ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.




# గెస్ట్ లెక్చరర్ల జీతాలు సమస్యలపై వినతి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్ర గెస్ట్ లెక్చరర్స్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమ్మంపల్లి అయిలన్న ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంను శనివారం మోడల్‌స్కూల్ -కళాశాల హవర్లీ బేస్ టీచర్స్ కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్‌స్కూల్‌లో మాత్రమే గెస్ట్ లెక్చరర్లకు జీతాలు చాలా తక్కువగా ఉన్నాయని, నెలలో సుమారు 120-130పీరియడ్లు బోధించినా కూడా కేవలం వంద పీరియడ్స్‌కు మాత్రమే లెక్కించి రూ.18,200జీతం చొప్పున సంవత్సరంలో 9లేదా 8నెలలు ఇస్తున్నారన్నారు. కానీ అన్ని గురుకులాల్లో రూ.24వేల నుంచి 37వేల జీతం చొప్పున 11నెలలు ఇస్తున్నారని, తమకు ఉద్యోగ భద్రత కావాలని, అలాగే



12నెలల జీతం ఇవ్వాలని, ప్రతీ సంవత్సరంలో ఆటో రెన్యువల్ చేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నెలకు రూ.42వేలు జీతం వెంటనే ఇప్పించాలని తెలిపారు. అనంతరం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఈవిషయం తన దృష్టిలో ఉందని, ఈవిషయా లన్నింటిని సీఎం దృష్టికి తీసుకొని వెళ్తానని చెప్పారన్నారు. అనంతరం సమస్యలపై వినతిపత్రాన్ని తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ మల్లురవి, పీసీసీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి. టీపీఆర్‌టీయు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిలను కలిసి అందచేసినట్లు తెలిపారు. మోడల్ కాలేజీ గెస్ట్ టీచర్స్ గాజస్ పాటిల్, కృష్ణయాదవ్, శేఖర్, ఏడుకొండలు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్ గొప్ప మానవతావాది

జనగామ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త :



విశ్వవ్యాప్తంగా అంధత్వ నివారణలో కృషిచేస్తూ ప్రజాదరణ పొందిన లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్ గొప్ప మానవతావాది అని పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి అన్నారు. మెల్విన్‌జోన్స్ 144జయంతి సందర్భంగా శనివారం జనగామలో జరిగిన వేడుకల్లో లవకుమార్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా లయన్స్ బుస్సా సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మల్టిపుల్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ కన్న పరశురాములు హాజరై మాట్లాడుతూ లయన్స్‌సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్ పేరుతో స్థాపించిన లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి భీభత్సాలు సంభవించినా తక్షణ సహాయం పదివేల డాలర్లు అందించడంతోపాటు అనేక పర్మినెంట్ ప్రాజెక్టులకు ఆర్థికసాయం అందించడం జరుగుతుందన్నారు. లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ జనగామ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనగామ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ భిక్షపతి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో లయన్ నాయకులు వడిచర్ల ప్రవీణ్, అల్లాడి ప్రభాకర్‌రావు,నాగబండి రవీందర్, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, క్రిష్ణజీవన్ బజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వనితా-వాసవి క్లబ్ ఆవోపా ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు



జనగామ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త :

వనితక్లబ్, వాసవిక్లబ్ ఆవోపా జనగామ జిల్లా ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులోగల స్థానిక గాయత్రి గార్డెన్స్‌లో ముగ్గుల పోటీలను శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి కార్యదర్శి డాక్టర్ ఎన్.బాలాచారి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ఏపీజీవీబీ మేనేజర్ చంద్రజ్యోతి హాజరయ్యారు. ఈసందర్భంగా బాలాచారి మాట్లాడుతూ సంక్రాంతిపండుగ పురస్కరించుకుని రంగవల్లుల కార్యక్రమం చేపట్టిన వాసవిక్లబ్ వనిత క్లబ్, జనగామ ఆవోపా జిల్లా వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి కూడా పార్టిస్పెషన్ బహుమతిని అందించారు. అధ్యక్షులు డాక్టర్ వరూధిని రవీందర్, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, గంగిశెట్టి అనూజ, కొత్తకొండ సంతోష్, భిక్షపతి, పులివెందుల నాగమని, హరీష్, గట్టు రాధాకృష్ణ, విమలాదేవి, రత్నమాల పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప**

తరిగొప్పుల, జనవరి 13 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప తెలిపారు. తరిగొప్పుల మండలపరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప పాల్గొని మాట్లాడుతూ పేదరికం అసమానతలు లేని సమ సమాజాన్ని స్థాపించడానికి ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న కృషి మరువలేనిదని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ పాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్క పేదలు వినియోగించుకోవాలని కోరారు. దేశ గౌరవం యువత చేతుల్లోనే ఉందని, దేశాభివృద్ధికోసం ప్రతీ పౌరుడు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో జనగామ జిల్లా అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, యువ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఈర్ల నవీన్‌కుమార్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి రాంబ్రహ్మచారి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, కొన్నెరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానపుష్పం పుస్తక ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రఘునాథపల్లి మండలం కిలాషాపురం గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి నక్క సురేష్ రచించిన జ్ఞానపుష్పం పుస్తకాన్ని శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కవి జయరాజు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి హాజరయ్యారు. ఈసందర్భంగా సాంబరాజు యాదగిరి అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో వారు మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కవులు ఎందరో జన్మించారని అన్నారు. ఈ ప్రాంతం పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతన, కాళోజి వంటి గొప్ప కవులను జాతికి ఇచ్చిందన్నారు. నక్కసురేష్ రచించిన జ్ఞానపుష్పం పుస్తకం అద్భుతంగా ఉందన్నారు. ఆయన ఈతరం యువ కవులకు స్ఫూర్తి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ప్రముఖ కవి పసునూరి దయాకర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ మాచర్ల భిక్షపతి, డాక్టర్ ప్రీతి, కవులు కోడం కుమారస్వామి, చీటూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలు నిర్వహించిన మన గ్రోమోర్

తరిగొప్పుల, జనవరి 13 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో కోరమండల్ మన గ్రోమోర్ తరిగొప్పుల సెంటర్ ఆధ్వర్యంలో సంక్రాంతిసంబరాలను పురస్కరించుకుని శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 50మంది మహిళలు పంచాయతీ కార్యాలయ ఆవరణలో రంగవల్లులు వేశారు. విజేతలకు గ్రోమోర్ స్టోర్ మేనేజర్ నరసింహ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శేఖర్, అకౌంటెంట్ రమేష్, చిరంజీవి,కారోబార్ రాజకొమురయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత

తరిగొప్పుల, జనవరి 13 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ జిల్లాస్టేషన్‌ఘన్‌పూర్ టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలు, పరిసరాల పరిశుభ్రత, కరోనా మహమ్మారి, సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తదితర అంశాలపై కళాజాత బృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ గడిపే బాలయ్య, పిన్న మల్ల సాంబయ్య, శ్రీనివాసులు, చిరంజీవి, సంపత్‌కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, జనవరి 13 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వెంగళరావు ఇటీవల జరిగిన రోడ్డుప్రమాదంలో మరణించగా వారి కుటుంబాన్ని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని అధైర్యపడవద్దని మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, బైరుభార్గవ్ పాల్గొన్నారు.

# మన సంక్రాంతిలో సైన్స్

## -భారతదేశ పండుగలు ప్రపంచ సంక్షేమం కోసమే -సంక్రాంతి అంటే సకల సంతోషాన్ని ఇచ్చే రంగుల పండుగ

**నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

భోగి మంటలు అంటే ప్లాస్టిక్ వ్యర్థాలు, మంటలు కాదు! సమాజంలో ఉండే చెడును తొలగించి మంచిని ఆహ్వానించడం. గొబ్బెమ్మలు అంటే వ్యర్థ పదార్థం కాదు వాతావరణాన్ని శుద్ధి చేసే ఒక దివ్య ఔషదం, కనుమ అంటే కోడిపందెలు కాదు. పశుపక్షాదులను గౌరవించడం. సంక్రాంతి పండుగతో పాటు మన పండుగలలో, మన సంస్కృతిలో సైన్స్ నిగూడంగా దాగి ఉన్నది తెలియజేయడం కోసం ప్రభాతవార్తతో సైన్స్ ఉపాధ్యాయుడు ఓదెల చంద్రమౌళి. ఇష్టాగోష్టిలో పలు అంశాలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే సకల సంతోషాన్ని ఇచ్చే పండుగ ఇది భారతదేశంలో జరిగే ప్రతి పండగ పర్యావరణానికి సకల మానవాళికి వారి జీవన విధానానికి ఉపయోగపడుతుంది. అనడంలో ఎటువంటి సందేహం లేదు. సంక్రాంతి సాదారణంగా జనవరి 14 లేదా 15వ తేదిలలో జరుపుకుంటారు. ఈ సమయంలో సూర్యుడు మకరరాశిలో ప్రవేశిస్తాడు. అంటే సూర్యుడు ఈ రోజు నుండి ఉత్తరం వైపుకు తిరగడం ప్రారంభిస్తాడు. ఆరు నెలలు ఉత్తరం వైపు డిసెంబర్ 21 నుండి జూన్ 21 వరకు ప్రయాణం చేస్తాడు. దీనిని ఉత్తారాయణం అంటారు. జూన్ 22 నుంచి డిసెంబర్ 20 వరకు దక్షిణం వైపు ప్రయాణం చేస్తాడు. దేనిని దక్షిణాయనం అంటారు. వేదాల ప్రకారం దేవతలకు ఒక దక్షిణాయనం ఒక రాత్రిగా ఉత్తరాయణం ఒక పగలుగా భావిస్తారు. అంటే రాత్రి నుండి పగలుకు మనం చేరుకున్నాం, కాబట్టి ఇక సంతోషాలకు అవదులు లేవు అని ఒక శుభ సూచకం.



సంక్రాంతి ముఖ్యంగా మూడు రోజులు జరుపుకుంటారు. అందులో భోగి, సంక్రాంతి, కనుమ మొదటి రోజున భోగి అని పిలుస్తారు. భోగి అనగా సుఖం భోగం అని అర్థం. భోగి మంటలు ఆవు పేడతో చేసి పిడకలు ఆవు నెయ్యి మమిడి చెట్ల కొమ్మలు ఇలా ఎన్నో ఔషద గుణాలు కలిగిన టువంటి పదార్థాలను ఈ భోగి మంటల్లో ఉపయోగిస్తారు. దీనివల్ల ధనుర్మాసంలో వచ్చే క్రిములు, కీటకాలు చెడును చేసేటువంటి ఓ వైరస్, బ్యాక్టీరియా చనిపోతుంది. అదేవిధంగా గాలిని శుద్ధి చేస్తుంది. సాదారణంగా ఈ మాసంలో శ్వాస సంబంధ వ్యాదులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ మంటల వెచ్చదనానికి ఆ వైరస్ కాస్త చనిపోతుంది. కానీ నేడు ప్లాస్టిక్ వ్యర్థాలను కవర్లను బట్టలను కాల్చడం వల్ల వాతావరణానికి హాని జరుగుతుంది తప్ప దీని వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. కాబట్టి భోగి మంటల్లో మనం చూడాల్సిన నిజం ఏంటంటే మనిషిలో ఉండేటువంటి చెడు అలవాట్లను వదలుకుంటూ మంచి అలవాట్లను ఉంచుకోవాలని చెప్పేటువంటి ఒక పండుగ. అదేవిధంగా సంక్రాంతి రోజు ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఇంట గుమ్మము ముందు వాకిళ్లలో ఆ ముగ్గుల మధ్యలో ఉంచుతారు. దీని వలన సైన్స్ ప్రకారము ఆవు పేడ కానీ ఆవు మూత్రం గానీ ఎన్నో ఔషద గుణాలు కలిగి ఉన్నాయని నేటి పరిశోధనలు తెలియజేస్తున్నాయి. దీనివల్ల ఇంట్లోకి క్రిములు



రాకుండా కాపాడగలుగుతుంది. గొబ్బెమ్మపైన పెట్టేటువంటి గిరికగడ్డి వలన మనకు అల్సర్ వంటి రోగాలకు మంచి ముందుగా ఉపయోగపడుతుంది. అదేవిధంగా దానిపైన ఉంచిన పిండి కూరతో మూత్ర పిండాలతో రాళ్లను సైతం కరిగించవచ్చు అని పరిశోధనలు చెప్తున్నాయి. అంతేకాకుండా సంక్రాంతి సమయంలో ముగ్గులలో బియ్యపు పిండితో చేయడం వల్ల పక్షులు చీమలు ఎన్నో రకాల జీవజాతులు వాటిని తిని జీవిస్తాయి. దీని కోసం మనము ఈ విధంగా పండుగను ముగ్గులతో అలంకరించుకుంటూ ఉంటారు. కనుమ భారతదేశం ఒక వ్యవసాయ దేశం. వ్యవసాయం చేసే రైతు చల్లగా ఉన్నప్పుడే దేశం సమాజం సుభిక్షంగా ఉంటుంది. అందుకే ఈ సంక్రాంతి పండుగ రోజున రైతులు పండించిన పంటలన్నీ చేతికి వస్తాయి. కాబట్టి వారు ఎంతో సుఖసంతోషాలతో ఈ పండుగను జరుపుకుంటూ ఉంటారు. ఈ రోజున తమ చుట్టు ఉండేటువంటి పశువులను పూజిస్తూ వాటిని అందంగా అలంకరించి ఎంతో ఆనందంగా గడుపుతారు. ఇలా భారతదేశంలో జరిగే ప్రతి పండుగ వెనుక ఎంతో సైన్స్ దాగి ఉంది. అందుకే మన పండుగలను అంత:కరణ శుద్ధితో పాటిద్దాం. మన సంస్కృతిని ప్రపంచానికి తెలియజేస్తాం. అదేవిధంగా మన భూమిని పరిరక్షిద్దాం.

# నర్సంపేట వార్త

## రామప్ప పంప్ హౌస్‌ను పరిశీలించిన నాయకులు



**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పాకాలతైబంది సంబంధిత పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ములుగు జిల్లా రామప్ప పంప్ హౌస్, పాకాల చెరువులోకి వచ్చే పైప్ లైన్ పగలడంతో పగిలిన ప్రదేశానికి నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, ఆయకట్టు రైతుప్రతినిధులు బృందం వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక డీఈ రవీందర్‌రెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బందితో పంప్ హౌస్‌లోనికి వెళ్లి పాకాలకు నీటిని అందించే రెండు మోటర్ల పనితీరును ప్రత్యక్షముగా వీక్షించి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే దొంతి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు శాఖమూరి హరిబాబు, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరి మోడెం ఎల్లాగౌడ్, ఎంపిటిసిలు బిక్కి లింగమ్మ, మురళి, మంగలవారిపేట ఎంపిటిసి మూడు పుల్సింగ్, ఓబీసీ సెల్ ఖానాపురం మండల అధ్యక్షుడు వల్లె శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, బుధరావుపేట, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్‌కే.లాల్‌సాహెబ్, సీనియర్ నాయకులు పరుచూరి రత్నాకర్‌ర, గోనె రవీందర్, దేవినేని వేణు, మారబోయిన రాములు, సోమ వెంకన్న, కోడి శ్రీశైలం, గట్ల సుదర్శన్, బొల్లం హరీష్‌ఖుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబందాలు మెరుగు



**నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు స్నేహ సంబందాలు మెరుగుపడుతాయని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్లాఖాన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గత రెండు రోజులుగా ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ స్మారక క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న అబ్దుల్దాఖాన్ ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడే అసెంబ్లీలో ప్రజల సమస్యపై గలం విప్పిన మహానాయకుడు ఓంకార్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి కృషి చేయాలన్నారు. క్రీడా స్పూర్తితో యువత ముందుకు సాగాలని తద్వారా అనేక ఒడిదొడుకులను దాటడంతో పాటు స్నేహ సంబందాలు, సంపూర్ణ ఆరోగ్యానికి దారులు వేసుకున్నవాళ్లమవుతామని ఆయన గుర్తు చేశారు. ఎంతో శ్రమతో కూడుకున్న ఈ క్రీడలను నిర్వహించడం పట్ల దామ సాంబయ్యను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కక్కెర్ల మల్లికార్జున్, సినియర్, వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు హసీన్, సీనియర్ క్రీడాకుడు బి.శ్రీనివాస్, పిఈటిలు, పీడీలు దేవిలాల్, రవీందర్, బిక్షపతి, రవి, శ్రీకాంత్, వివిధ గ్రామాల క్రీడాకారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దళితరత్న గుంటి వీరప్రకాష్

**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**



మాలమహానాడు రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శిగా దళితరత్న గుంటి వీరప్రకాష్, ముఖ్య సలహాదారులుగా ప్రొఫేసర్ డా.గద్ద వెంకటేశ్వర్లు నియామకమయ్యారు. నర్సంపేట పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో మాలమహానాడు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశాఇకి జాతీయ అధ్యక్షులు డా.పసుల రామ్‌మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు అందించిన హక్కులను పొందడానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో రాష్ట్ర కమిటీ సభ్యులు గంజి లక్ష్మినారాణ, మాలమహానాడు ముఖ్య నాయకులు ఉసిల్ల కుమార్, రాష్ట్ర కమిటీ సబ్యులు దళితరత్న కేదారి, బందెల రామస్వామి, కుల పెద్దలు, గొర్రె సాంబయ్య, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు దార గణేష్, వరంగల్ జిల్లా సలహాదారులుగా గుంటి శ్రీనివాస్, కుల పెద్దలు గొర్రె సాంబయ్య, పట్టణ అధ్యక్షులు గుణిగంటి ఈశ్వర్, పట్టణ కార్యదర్శులు పెరుమాళ్ళ రాములు, గద్ద సారంగం, పశుల సారంగం తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి




**దుగ్గొండి, జనవరి 13, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని రేబల్లె, స్వామిరావుపల్లి గ్రామాల్లో శనివారం మా సంకల్పం వికసిత భారతంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంజన్‌ధన్ యోజన, సురక్ష భిమాయోజన, జీవనజ్యోతి బీమాయోజన, అటల్‌పెన్షన్ యోజన పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు బ్యాంకులో ఖాతాలు పొంది పొదుపు చేయడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, అంబరగొండ సుమలత నరేందర్, గటికె మమత, పంచాయతీ కార్యదర్శి పులి రగుపతి, అంగన్‌వాడి టీచర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి
- డీఎస్పీ రెహమాన్, ఏరియా జీఎం శాలెంరాజు
- సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం







కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 13 – ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజులు అన్నారు. స్థానిక ధన్బాద్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో శుక్రవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ విద్యాసంవత్సరం జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి క్రీడలు, సాంస్కృతిక, వివిధ రంగాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సీఐ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



## గోపాలమిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

చండ్రుగొండ, జనవరి 13 – ప్రభాతవార్త: పశువైద్యశాలలో పనిచేస్తున్న గోపాలమిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని చండ్రుగొండ మండల గోపాలమిత్రలు శనివారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతి పత్రం అందజేశారు. గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నా తమకు న్యాయం చేయాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి ప్రసాద్, వై.రాము, వెంకటదాసు, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## రద్దైన రైళ్లను వెంటనే పునరుద్ధరించాలి



పాల్వంచ, జనవరి 13 – ప్రభాతవార్త: భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి రద్దైన రైళ్ల రాకపోకలను వెంటనే పునరుద్ధరించాలని, అయోధ్య, తిరుపతి, షిరిడీకి ప్రత్యేక రైళ్లను నడపాలని కొత్తగూడెం వ్యాపారుల సంక్షేమ సంఘం కన్వీనర్ మొరిశెట్టి భవానిప్రసాద్ కోరారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎక్కువ మంది ప్రయాణించేందుకు ప్యాసింజర్ , ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపాలని, ఇప్పుడు కేటాయిస్తున్న 19 రైలు భోగీలను 24కు పెంచాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఇప్పుడున్న రెండు ప్లాట్‌ఫాంలతో పాటు మరో కొత్త ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయాలని, సత్తుపల్లి నుంచి ఏలూరు, భీమవరం మీదుగా గుడివాడకు కనెక్టివిటీ కల్పించాలని, కొత్తగూడెం నుంచి కొవ్వూరు రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పల్లపోతు శ్రీనివాసు, హన్స్‌రాజ్ జకోటియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

- అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- ప్రతి కుటుంబానికి అండగా ఉంటా
- రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దు
- మణుగూరు ప్రజాభవన్‌లో విలేకరుల సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 ః ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం అని పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారితో కలిసి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అత్యధిక మెజార్టీతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, తనను ఆదరించి అభిమానించిన ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని అన్నారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కాపాడుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో సభ్యుడిలా అండగా ఉంటానన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలు మెచ్చేలా, నచ్చేలా ప్రజాపాలన ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా నిష్పక్షపాతంగా కృషి చేస్తానని అన్నారు. ఎక్కడికి వెళ్లినా నియోజకవర్గంపైనే మనస్సు ఉంటుందని ఇప్పటికే మూడు సార్లు ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు. ముగ్గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న పనులతోపాటు కొత్తగా ప్రతిపాదనలు చేసి అన్ని రకాల పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన ప్రజా భవన్‌కు నేరుగా రావచ్చు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా పని చేస్తానని అందుకే క్యాంపు ఆఫీసుకు ప్రజా భవన్‌గా పేరు పెట్టానని అన్నారు. ఎవరైనా సరే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టవద్దని అభివృద్ధి అంశాలు, ప్రభుత్వ పథకాలను మాత్రమే పెట్టాలన్నారు. ఎవరూ రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టవద్దని గౌరవంగా, హుందాగా పోస్టులు ఉండాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. అడ్డగోలుగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పోస్టులు పెడితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి రూ.10 కోట్లు నిధులు ఇవ్వారని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు అభివృద్ధి పనులకు వినియోగిస్తానన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, డాక్టర్ చందా సంతోష్‌కుమార్, బట్టా విజయ్‌గాంధీ, పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, పీరినాకి నవీన్, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సెలవులకు ఊరు వెళ్లితే సమాచారం అందజేయాలి

- పరిసర ప్రాంతాల్లో పోలీసు నిఘా ఏర్పాటు చేస్తాం
- కొత్త వ్యక్తులు ఇంటి పరిసరాల్లో సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలి
- మణుగూరు సీఐ ఏ.రమాకాంత్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 ః



సంక్రాంతి పండుగ సెలవులకు ఊరు వెళ్లితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రజలు పండుగ సందర్భంగా ఇంటిని వదిలి వేరే ప్రాంతాలకు ఊరు వెళ్లేవారు పోలీసులకు సమాచారం అందిస్తే ఆ ఏరియాల్లో పోలీసు బీట్, పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా 6303922272 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పూర్తి వివరాలు, గూగుల్ లొకేషన్ సమాచారం అందించాలని తద్వారా ఆ ప్రాంతాల్లో పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మూడు లేదా నాలుగు గంటలకు ఒక సారి సాధ్యమైనంత వరకు ఎక్కువ సార్లు విజిట్ చేస్తామన్నారు. ప్రతి ఇంటికి నాణ్యమైన తాళాలు వేయాలని సూచించారు. విలువైన వస్తువులు బంగారం, వెండి, నగదును ఇళ్లలో వదిలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటికి సీసీ కెమెరాలు ఉన్నట్లయితే వాటిని మీ ఫోన్ నందు కనెక్ట్ చేసుకుని మధ్యమధ్యలో పరిశీలించుకోవాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఇంటి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నట్లయితే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యమంగా అన్నింటిని మానిటరింగ్ చేసేందుకు మణుగూరు పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# కొత్త మైన్స్ ఏర్పాటు కోసం పని చేస్తాం


- వంద రోజుల్లో మ్యానిఫెస్టో అమలుకు కృషి చేస్తాం
- మణుగూరు ఏరియా పిట్ మీటింగ్‌లో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజ్



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 ః కొత్త మైన్స్ ఏర్పాటు కోసం పని చేస్తామని ఇటీవల జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఐఎన్‌టీయూసీ మ్యానిఫెస్టోను వంద రోజుల్లో అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ అన్నారు. ఆయన శనివారం యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సోమరాజు, ఏరియా వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్‌లతో కలిసి మణుగూరు ఏరియా పిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏరియాలో ఐఎన్‌టీయూసీని ప్రాతినిధ్య సంఘంగా ఎన్నుకున్నందుకు ఏరియా కార్మిక వర్గానికి, యూనియన్ కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని, ఉత్పత్తి సాధించేందుకు యాజమాన్యంతో కలిసి పని చేస్తామని అన్నారు. కొత్త మైన్స్ ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీని కలుపుకుని కార్మికుల హక్కుల సాధన కోసం పని చేస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందరం కలిసికట్టుగా పని చేసి అన్ని హక్కులు కాపాడుకుందామన్నారు. ఒక యూనియన్ పై మరొక యూనియన్ మాటలతో దాడి చేయడం మంచి పద్ధతి కాదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బి.రాజలింగు, బాలకృష్ణ, రవి, కుమార్, ముజాయిద్దీన్, ఆగయ్య, సూరయ్య, లాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలి

గార్ల, జనవరి13 ప్రభాతవార్త:



గార్ల, బయ్యారం మండలాలలోని రైతులకు అంతరాయం లేకుండా నిరంతరం నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని మాజీ ఎంపిపి, ఎంపిటిసిల ఫోరం మండల అద్యక్షులు మాలోత్ వెంకట్‌లాల్ శనివారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌ను కోరారు. గత నాలుగు రోజులుగా మండలాలలో విద్యుత్ సక్రమంగా అందకపోవడంతో వేసిన పంటలకు నీరుఅందించలేక పోతున్నామని, దీంతో పంటలు ఎండిపోయే పరిస్థితులు తలెత్తుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టి పంటలువేసి రేయిపగలనక కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంటలు కాస్తా సరియైన సమయంలో నీరందక పంటలు చేతికందక కుటుంబాలు అప్పులు పాలై పరిస్థితులు దాపురిస్తాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. విద్యుత్ అంతరాయం గూర్చి సంబందిత అధికారులకు ఫోన్‌చేసినా అందుబాటులో లేకపోవడం జరిగిందని, సంబందిత అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా, విద్యుత్ అంతరాయం సమస్యల లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రకటనలో కోరినట్లు ఆయన పెర్కొన్నారు.

## టిఎస్‌టిటిఎఫ్ ర్రాష్ట్రఅధ్యక్షులుగా ఈరునాయక్

గార్ల, జనవరి13 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్ ఫెడరెషన్ (టిఎస్‌టిటిఎఫ్) రాష్ట్ర అద్యక్షులుగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న బాణోత్ ఈరునాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం శనివారం తెలిపింది. కమ్మం పట్టణంలోని బంజారా భవన్‌లో శనివారం సంఘం రాష్ట్రకార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా సంఘం రాష్ట్రఅద్యక్షులుగా ఈరునాయక్‌తో పాటు మహబూబాబాద్ జిలా వ్యవస్థాపక అద్యక్షులుగా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్రగౌరవ అద్యక్షులుగా మాళోత్ శివనాయక్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈసందర్బంగా నూతనంగా ఎన్నికైన ఈరునాయక్ మాట్లాడుతు ఉపాద్యాయుల సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఏజన్సి ప్రాంతంలో జీఓ ఎంఎస్ నంబర్3 ద్వారా ఉపాద్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలన్నారు. జీఓ 317 ద్వారా బదిలీలపై వెళ్ళిన ఉపాద్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పదోన్నతులతో కూడిన బదిలీలు కల్పించాలని, గత పిఆర్సిలో హెచ్‌ఆర్‌ఏ పెంపుకు జీఓను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.‌్ల

## మోటారు దొంగతనంపై కేసు నమోదు

గార్ల, జనవరి13 ప్రభాతవార్త:

వ్యవసాయపోలంలోని ఇంజన్ అయిల్ మోటారు దొంగతనం జరిగిందని మద్దివంచ గ్రామానికి చెందిన రైతు చిర్ర కృష్ణయ్య శనివారం పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై అందించిన వివరాల ప్రకారం మండల పరిధి మద్దివంచ గ్రామంలోని రైతు చిర్ర కృష్ణయ్య అదే గ్రామం సమీపంలోని రైల్వేట్రాక్ పక్కన గల తన వ్యవసాయ పోలంలోని ఇంజన్ అయిల్ మోటారును ఈనెల8న రాత్రిసమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించడం జరిగిందని, ఈమోటారు విలువ సుమారు 20వేల రూపాయలు ఉంటుందని ఫిర్యాదులో పెర్కొనాడని, ఈవిషయమై ధర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## దైవం ముందు అందరు సమానులే



మహబూబాబాద్,జనవరి13,ప్రభాతవార్త

దైవం ముందు అందరు సమానులే అని దళిత హిందు పరిషత్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుళ్ల లక్ష్మి అన్నారు. శనివారం గడపగడపకు అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లి, పలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి అయోధ్య అక్షింతలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామ మందిర ప్రతిష్ట మహోత్సవానికి అయ్యోధ నుండి పూజించిన అక్షింతుల, కలశం గ్రామానికి చేరుకోగానే పెద్దసంఖ్యలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారని తెలిపారు. అన్నదమ్ముల అనుబంధం, కుటుంబ విలువలను కాపాడిన శ్రీరాముని బాటలో పయనించి అందరు రామరాజ్య స్థాపన కోసం కృషి చేయాలని కోరారు. ఈ నెల 22న రామమందిర ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఒక్కరు ఇంటింటా ఐదు జ్యోతులు వెలిగించి ఘనంగా పూజలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపెల్లి సుగుణ, పుచ్చకాయల ఉదయమ్మ, భారతమ్మ, సైలమ్మ, ఉపేంద్ర, పూజిత, రమ్యవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## న్యూలక్ష్మి తేజరకం కంపెనీ మిరప పంట ప్రదర్శన



కురవి,జనవరి13,ప్రభాతవార్త

ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హైబ్రిడ్ న్యూలక్ష్మి తేజ మిరప రకాన్ని శనివారం మండలంలోని మొద్దుగలగూడెం గ్రామంలో రైతులు సందర్శించారు. ఈ సందర్భంగా న్యూలక్ష్మి రకం సాగుచేసిన రైతులు మాట్లాడుతూ న్యూలక్ష్మి తేజ రకం ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకొని ఏపుగా పెరుగడమే కాక వైరస్‌లను తట్టుకొని చిక్కటి కాపు కాయడం జరిగిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అల్లంనేని వాసు, వంశీ సీడ్స్ అండ్ ఫస్టిసైడ్స్ డిస్ట్రిబ్యూటర్ సవాయి దీపక్ సాయి, శ్రీకాంత్, బిక్షపతి, శివశంకర్, సురేష్, పిచ్చిరెడ్డి, వెంకటేష్‌తో పాటు సుమారు 450మంది రైతులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రశాంతవాతావరణంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవాలి

మరిపెడ,జనవరి13,ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు నిర్వహించుకోవాలని మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రభుత్వం ప్రకటించినందున పతంగులను విద్యుత్ తీగెలు, సెల్‌ఫోన్ టవర్లు ఉన్నచోట ఎగురవేయోద్దన్నారు. రోడ్ల వెంట పతంగుల కోసం పరుగులు పెట్టొద్దన్నారు. ఇంటి డాబాలపై, రోడ్లపై నిలబడి పతంగులు ఎగురవేయోద్దన్నారు. సెలవులు ఉన్నందున పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పిల్లలు ఆరుబయట ఖాళీ స్థలాల్లో, మైదానాల్లో మాత్రమే పతంగులను ఎగురవేయాలన్నారు. ఆయన వెంట ఎస్సై ఎండి.మౌలానా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేనుసైతం క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్, జనవరి13,ప్రభాతవార్త

నేనుసైతం స్వచ్ఛంద సేవాసంస్థ క్యాలెండర్‌ను శనివారం సంస్థ నిర్వహకురాలు సలీమ ఆధ్వర్యంలో స్థానిక నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు బతికున్న భూమిని బహుమతిగా ఇవ్వాలనే చైతన్యాన్ని ప్రజల్లో నింపుతూ నేనుసైతం స్వచ్ఛంద సంస్థ బాధ్యులు గత 16సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారని అన్నారు. సంస్థను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాద్యాయులు గట్ల శ్రీపాల్‌రెడ్డి, కృష్ణారావు, శంకర్, రవిశంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దీప్తి మృతిపై సిఐడి విచారణ జరిపించాలి



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి13,ప్రభాతవార్త

వరంగల్ ఎస్.ఆర్ యూనివర్సిటిలో అగ్రికల్చర్ రెండవ సంవత్సరం చదువుతున్న రాథోడ్‌దీప్తి మృతిపై సిబిసిఐడి చేత సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయా ప్రజాసంఘాల నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్.ఆర్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ రెండవ సంవతసరం చదువుతున్న గిరిజన విద్యార్థి తాను ఉంటున్న హాస్టల్లో అనుమానాస్పదంగా మృతిచెందడంపై సమగ్ర విచారణ చేయించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కుర్ర మహేష్, మాదరబోయిన యాకయ్య, అడ్వకేట్ కొప్పుల రమేష్, జైపాల్, ఐలేష్, రఘువీర్ రాథోడ్‌నాయక్, మోతీలాల్‌నాయక్, శ్రీను, భీంజి, కీమానాయక్, వెంగళ్‌నాయక్, మంగిలాల్, సైదులు, జానిమియా, నర్సయ్య పాల్గొన్నారు.

## లింగమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:



కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురం తండాకు చెందిన లావుడ్యా లింగమ్మ చిత్రపటానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. శనివారం నిర్వహించిన లింగమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఇల్లందు మున్సిపాల్టీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకురాలు అజ్మీర సుశీలభాయ్, కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల అప్పారావు, చింటు, ఇమామ్, యువజన నాయకులు ఆలోత్ శివ, భూక్యా శ్రీరాములు, భూక్యా శంకర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

పెద్దవంగర,జనవరి13,ప్రభాతవార్త



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో తెట్టల ఎల్లయ్య గత రెండురోజుల క్రితం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించగా వారి కుమారులైన మహేందర్, మధు, కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్, మాజీ జెడ్పిఫ్లోర్‌లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎల్లయ్య ఆత్మకు శాంతి చేకురాలని, వారి కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. అన్నివిధాల అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రాముర్తి, సీనియర్ నాయకులు రమేష్, చందర్, ఎల్లయ్య, స్వామి, అరుణ్, బాలరాజు ఉపేందర్, కిరణ్‌చారి, ఎల్లయ్య, కుమార్, శ్రీను, లక్ష్మణ్, రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ కుటుంబానికి అండగా ఉంటాం

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య**

పినపాక, జనవరి 13, ప్రభాతవార్త



మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన కార్యకర్త, సూర్యన్న వీరాభిమాని సోలం రాజేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను శనివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి పినపాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఇంఛార్జి, రాష్ట్ర మంత్రి సీతక్క కుమారులు ధనసరి సూర్య పరామర్శించారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. రాజేష్ కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యన్న టీం సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, చందా వరప్రసాద్, పొనుగోటి చంద్రరావు, కొమరం చంటి, పడిగ సాయి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకర్షించిన అంధుని గానం

**-కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రెండు కళ్ళు కనిపించక అంధత్వం ఉన్న తన గానం ద్వారా అనేకమంది ప్రేక్షకులను ఓ అంధుడు మంత్రముగ్ధులను చేశాడు. నాగరాజు అనే గాయకుడు రెండు కళ్ళు కనపడకపోయినా అనేక పాటలను ఆలపిస్తూ శ్రోతలను ఉర్రూతలూగించాండు. దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు సెంటర్‌లో పొట్ట కూటి కోసం తన గానాన్ని వివిధ పాటల రూపంలో వినిపించి ప్రేక్షకులు ఇచ్చిన డబ్బులను తీసుకున్నాడు. పొట్ట చేతితో పట్టుకుని గ్రామాలు తిరుగుతూ తన బ్రతుకు దెరువుకు అంధత్వం అడ్డు కాదని సినిమా పాటలను నేర్చుకుని తన గానంతో అందరిని మెప్పించాడు. తన లాంటి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంతో మంది కళాకారులకు అండ దండ లేక మరుగున పడుతున్నారని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. పాత, కొత్త తరం పాటలను ఆలపిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్గులను చేశాడు. ఏది ఏమైనా కళలను, కళాకారులను ప్రభుత్వం ఆదరించాలని, వారిని అన్ని విధాలా ఆదుకోవాలని పలువురు అభిప్రాయ పడ్డారు.

## వార్త పత్రికలో కథనాలు సూపర్

**- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ బదావత్ శాంతి**

చుంచుపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:



వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనాలు సూపర్‌గా ఉంటాయని, పాఠకులకు అర్థమయ్యే రీతిలో రచనలు రాయడం ఒక్క వార్త పత్రికకే సాధ్యమని ఎంపీపీ బదావత్ శాంతి అన్నారు. శనివారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనాలు పాఠకులను ఆకట్టుకుంటుందని, మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతీ వార్తను వార్త పత్రికలో ప్రచురించడం ద్వారా పాఠకుల మన్ననలు పొందుతుందన్నారు. మండల రిపోర్టర్ జాన్సన్ డేవిడ్ (బాబు), ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే వార్తా పత్రిక ధ్యేయం

**- మండల సీపీఐ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి మురళి**

చుంచుపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారమే వార్తా దినపత్రిక ధ్యేయంగా పనిచేస్తుందని చుంచుపల్లి మండల సీపీఐ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి మురళి అన్నారు. మండలంలోని విద్యానగర్ పంచాయతీ కార్యాలయంలో వార్తా దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వార్తలు రాస్తూ ప్రజలకు పరిష్కార మార్గం చూపడంతో వార్త దినపత్రికకు ఒక ప్రత్యేక స్థానం ఉందని వారు కితాబు ఇచ్చారు. స్పాట్ వార్తలను వార్త యాప్ ద్వారా ప్రజలకు చేరవేయడంలో ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. చుంచుపల్లి మండల రిపోర్టర్ జాన్సన్ డేవిడ్ (బాబు), విద్యానగర్ పంచాయతీ కార్యదర్శి బాబురావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్-17 రాష్ట్ర క్రికెట్ జట్టుకు మండల విద్యార్థిని ఎంపిక

పినపాక, జనవరి 13, ప్రభాతవార్త



అండర్-17 రాష్ట్ర స్థాయిలో జరిగే క్రికెట్ జట్టుకు మండలానికి చెందిన విద్యార్థిని ప్రాతినిధ్యం వహించనుంది. మండలంలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పోలెబోయిన అనిల్ కుమార్, అరుణ దంపతులు కుమార్తె వైష్ణవి రత్న పదో తరగతి చదువుతూ క్రికెట్‌లో సత్తా చాటి అండర్-17 జట్టుకు ఎంపిక అయి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ వైష్ణవి రత్నకు చిన్ననాటి నుండే క్రికెట్ అంటే ఇష్టంతో ఆటపై ఆసక్తి పెంచుకుందన్నారు. మణుగూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతూ తనతండ్రి వ్యాయామ ఉపాధ్యాయుడు కావడంతో క్రీడలపై మక్కువ పెంచుకుంది. ఆమె కోరిక మేరకు తల్లిదండ్రులు భద్రాచలంలోని ఓ క్రికెట్ అకాడమీలో క్రికెట్ శిక్షణ ఇప్పించారు. ఆటపై పట్టు సాధించి ఇటీవల జరిగిన పలు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి అండర్-17 తెలంగాణ క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి క్రికెట్‌లో రాణించినందుకు మండలంలో పలువురు ప్రశంసించారు.

# తొర్రూరు వార్త

## అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

నెల్లికుదురు,జనవరి 13, ప్రభాతవార్త



ఈ నెల 22న ఆయోధ్యలో శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్న నేపద్యంలో ఆయోధ్య నుండి తీసుకొచ్చిన శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రం నెల్లికుదురులో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామభక్తులు, శ్రీరామ తీర్థక్షేత్రట్రస్టు సభ్యులు, బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీరవెళ్ళి సురేందర్‌రెడ్డి, వేద పండితులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వెల్కూచి నాగయ్యశాస్త్రి, రామలింగేశ్వర స్వామి ఆలయ పూజారి వెల్కూచి వెంకన్న శాస్త్రి, జిల్లా నాయకులు గార్లపాటి దేవేందర్‌రెడ్డి, మండల నాయకులు కొత్త సమ్మిరెడ్డి, కొత్త చంద్రారెడ్డి, భాను ప్రసాదు, గుండ్లపెల్లి రాములు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రామ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతర పనులను ప్రారంభించిన సర్పంచ్

పెద్దవంగర,జనవరి13,ప్రభాతవార్త



మండలంలోని గంట్లకుంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే ఏనే రామస్వామి జాతర పనులను స్థానిక సర్పంచ్ చింతల భాస్కర్ శనివారం ప్రారంభించారు. ఈ జాతరకు చుట్టూ రెండు, మూడు జిల్లాల నుండి భక్తులు రానున్న నేపథ్యంలో భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా జెసిబి డోజర్ సహాయంతో చదును చేయించారు. పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి వెంకన్న, కారోబార్ పాల వెంకటసోములు, మిడతపెల్లి యాకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలో ఆకట్టుకున్న ముగ్గు

నెల్లికుదురు,జనవరి 13,ప్రభాతవార్త

మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కాకతీయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో శనివారం ముగ్గుల సందడి నెలకొంది. కాగ మండల కేంద్రంలోని 5వ వార్డుకు చెందిన పులి అనిత మాట్లాడుతూ..తాను సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే విధంగా గీసిన ముగ్గు పరిశీలకులను, ప్రేక్షకులను ఆకట్టుకుందని, దీనితో తనకు ఈ ముగ్గు వేసినందున మొదటి భహుమతి గెలుపొందినట్లు అనిత తెలిపారు.



# మట్టెవాడలో ముగిసిన క్రీడోత్సవాలు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని మట్టెవాడ గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అంతర్‌జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ క్రీడోత్సవాలు శుక్రవారం రాత్రి వరకు ముగిసాయి. అదే రాత్రి అక్కడి ఆశ్రమోన్నతపాఠశాల ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి క్రీడోత్సవాలలో విజేతలైన జట్లకు షీల్డులు, నగదు పురస్కారాలు అందజేసారు. ఈనెల 10న మట్టెవాడ కొమురభీం యూత్ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు ప్రారంభం కాగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో 120 టీంలు పాల్గొన్నాయి. క్రీడోత్సవాలలో భాగంగా చివరిరోజు సాంస్కృతిక పోటీలు కూడా నిర్వహించగా పలు కళాబృందాలు ప్రదర్శించిన నృత్యాలు, కోలాటాలు గ్రామస్తులను, క్రీడాకారులను అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం క్రీడోత్సవాల్లో గెలుపొందిన జట్లకు దాతల ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. వాలీబాల్‌లో మట్టెవాడ, తాడ్వాయి, ఖమ్మం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవగా, కబడ్డీలో గొరిమిళ్ల, వెంకమ్మ గుంపు, అశోక్‌నగర్ జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించాయి. షటిల్‌లో మట్టెవాడ టీంలు ప్రథమ, తృతీయ స్థానాలు సాధించగా వేలుబెల్లి టీం ద్వితీయ బహుమతి పొందింది. సాంస్కృతిక పోటీల్లో ఆదివాసీ నృత్యాల విభాగంలో కొత్తగూడ ఏకలవ్య గురుకులం గ్రూప్ ప్రథమ, మట్టెవాడ ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. అదేవిధంగా సినీ గ్రూప్ డ్యాన్స్ పోటీల్లో, జానపద నృత్యాల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు మట్టెవాడకే దక్కాయి. పాటల పోటీల్లో జిల్లెల్లగూడెం, బొద్దుగొండ గాయకులు బహుమతులు దక్కించుకున్నారు. విజేతల వివరాలను కొమురంభీం యూత్ ప్రతినిధులు ప్రకటించారు.

# మల్లన్న జాతరకు ముందస్తు పూజలు

### గ్రామదేవతలకు జలాభిషేకాలు



**గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని మచ్చర్ల అడవుల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే మల్లన్న జాతర ప్రారంభ వేడుకల్లో భాగంగా శనివారం మచ్చర్ల గ్రామంలోని గ్రామదేవతలకు యాదవ భక్తులు జలాభిషేకాలు నిర్వహించారు. ఈనెల 14 నుండి మూడు రోజుల పాటు మల్లన్న గుట్టపై జరిగే జాతరకు వెళ్లేందుకు మొదటిరోజు గ్రామంలో శోభాయాత్ర నిర్వహించడం ఆనవాయితి. అంతకు మందు గ్రామంలో ఉన్న గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు, బోనాలు సమర్పించి ఆ తర్వాత ఊరేగింపుగా గుట్టకు తరలివెళతారు. ఈ క్రమంలో 14 తెల్లవారు జామున భక్తులు గుట్టకు తరలివెళ్లేందుకు శనివారం సాయంత్రం నుండే గ్రామంలో గ్రామదేవతల పూజలు మొదలు పెట్టారు. ఇందులో భాగంగా డోలు వాయిధ్యాల నడుమ యాదవ కుటుంబాల వారు గ్రామంలోని బొడ్రాయి వద్ద పూజలు జరిపి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కాడెబోయిన నర్సయ్య, ఆవుల రాములుతో పాటు కమిటీ సభ్యులు గజ్జి వెంకటేష్, గజ్జి మల్లయ్య, గజ్జి చిన్నమల్లయ్య, జక్కుల ఉప్పయ్య, వెంకన్న, గుండెబోయిన యాకన్న, మహేష్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో నేతల సందడి



**గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త**

గూడూరు మండల కేంద్రంలో శనివారం జరిగిన జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం కూతురు వివాహ వేడుకలో పలువురు నేతలు పాల్గొని సందడి చేసారు. పట్టణ శివారులోని మహేశ్వర గార్డెన్స్‌లో ఈ వివాహ వేడుక జరగగా ఎంపి మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జెడ్పీ చైర్మన్ అంగోతు బిందు, మున్సిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి, ఎంపిపి సుజాతమోతీలాల్, బిఆర్‌ఎస్ నాయకులు మర్రి రంగారావు, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మానుకోట జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, యాల్ల మురళీధర్‌రెడ్డి, కొండ్ర ఎల్లయ్య, ముక్క లక్ష్మణ్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్‌లతో పాటు పలువురు నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాసింకు శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**కేసముద్రంరూరల్,జనవరి13,ప్రభాతవార్త**

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో దప్పటి సూరయ్య, యాకన్నల మాతృమూర్తి ఎదరబోయిన లచ్చుమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వారు శనివారం వారికి 50కేజిల బియ్యం అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు సామల నర్సయ్య, పుట్ట ప్రభాకర్, చాగంటి యాదగిరి, చీకటి ప్రశాంత్, శీలం మహేష్, ప్రశాంత్, ఉపేందర్, శ్రీకాంత్, శ్రీను, సంపత్, రాజు, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

నర్సంపేట మండలంలోని గుంటూరుపల్లె గ్రామంలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ, ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపిపి మోతె కళావతి, పంచాయతీరాజ్ శాఖ ఈఈ ఇజ్జగిరి, ఏఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త**

గూడూరు మండలకేంద్రంలో మట్టెవాడ రమ అనే గృహిణి మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు స్థానిక సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ రూ. 3వేలు ఆర్థికసాయమందించారు. నెలరోజుల వ్యవధిలోనే కన్న కొడుకును, కట్టుకున్న భార్యను కోల్పోయి దుఃఖిస్తున్న మట్టెవాడ శ్రీనును సర్పంచ్ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట గోపగాని యాదగిరి, మండల మల్లేష్ పాల్గొన్నారు.

## జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా గాడిపెల్లి మధుగౌడ్



**ప్రభాతవార్త, వరంగల్ :**

జాతీయ సమాచార హక్కు సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్‌గా సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధుగౌడ్‌ను నియమించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి నియామక పత్రం శనివారం గాడిపెల్లి మధుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు తీయాలన్నారు, అలాగే సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం గాడిపెల్లి మధు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ గురుతర బాధ్యత అప్పగించిందనకు వారికి ధన్యవాదాలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి తోడ్పడడంతో పాటు అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడుతానని స్పష్టం చేశారు. అలాగే సంస్థ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు, అడ్వైజర్, జలసాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, ప్రొఫెసర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్, విశ్రాంత ఐఎఎస్, సంస్థ జనరల్ సెక్రటరి డాక్టర్ పబ్బు ధర్మరాజు, జాతీయ కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి తదితరులకు ఆయను కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి వెలుగులు

*మహబూబాబాద్,జనవరి13,ప్రభాతవార్త*

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి వెలుగులు విరజిమ్ముతున్నాయి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా పట్టణాలన్ని ఖాళీ అయి పల్లెటూర్లకు వస్తున్నారు. ఉద్యోగరీత్య ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు తమ సొంత గ్రామానికి చేరుకోవడంతో పల్లెలన్ని పండుగ వాతావరణంతో కళకళ లాడు తున్నాయి. గత మూడు,నాలుగు రోజుల నుండి రైల్వేస్టేషన్‌లు, బస్‌స్టేషన్‌లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ఈ పండుగను ఇతర దేశాల్లో ఉన్న తెలుగువారు కూడా అక్కడ



అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. హిందూ పండుగలల్లో సంక్రాంతి పండగ అత్యంత ప్రాముఖ్యతను సంతరించకుంటుంది. మూడు రోజుల సంక్రాంతి పర్వదినం సందర్భంగా



ఇంటిల్లిపాది వైభవంగా జరుపుకోనున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఆడపడుచులు ముగ్గులు, గొబ్బెమ్మలు పెట్టి తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా ఆకిళ్లన్ని ముగ్గులతో నింపుతారు. ఉదయమే బొగి మంటలు వేసుకొని ఇంట్లో ఉన్న పాత వస్తువులను అందులో పడవేస్తారు. రైతులకు పంట చెతికొచ్చే సమయంలో సంక్రాంతి పండగు వస్తుండడంతో వారి ఇంట్లో చిరుసంపదలతో కళకళలాడుతాయి. రెండవ రోజు సంక్రాంతి పర్వదినం సందర్భంగా పిండివంటకాలు చేసుకోవడం, పిల్లలు పతంగులు ఎగుర వేయడం చేస్తారు. మూడవ రోజు కనమ సంద ర్భంగా ముఖ్యంగా రైతులు తమ పాడి పశువులను లక్ష్మిస్వరూపులుగా భావించి పూలతో అందంగా అలంకరించి పూజిస్తారు. ఇలా చేస్తే ఇంట్లో సంపద అభివృద్ధి చెందుతుందని వారి నమ్మకం. అదేవిధంగా సంక్రాంతి పర్వదినానికి ధాన్యం ఇంటికి చేరడంతో చేతికి వచ్చిన పంటతో రైతులు చిరునవ్వులు చిందిస్తుంటారు. కొత్తగా వచ్చిన బియ్యాన్ని మొదటగా పరమాన్నం వండుకొని తింటారు. సంక్రాంతి పర్వదినం పిండి వంటల్లో అరిసెలు, సకినాలు ప్రత్యేకమైనవి. సంక్రాంతి పండుగను కొన్ని రాష్టాల్లో మాఘి అని కూడా పిలుస్తారు. ఈ పండుగ సూర్య భగవానుడికి అంకితం అని చెబుతుంటారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లో మకర సంక్రాంతి పేరుతో జరుపు కోవడం జరుగుతుంది. కాగా ఆంద్రప్రదేశ్‌లో ఎడ్ల పందాలు, కోడి పందేలు జోరందుకోనున్నాయి. కొత్తగా పెళ్లైన వారు తమ కుతురు, అల్లుడిని పిలుచు కొని నూతన వస్త్రాలు పెట్టి సంబరాలు చేసుకుంటారు.



# ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చొరవకు దక్కిన ఫలితం

**-అగ్రంపహాడ్ సమ్మక్క- సారలమ్మ జాతరకు రూ.59.65లక్షల మంజూరు**
**-మంత్రివర్యులు కొండా సురేఖతో కలిసి మంత్రికి జాతర విశిష్టతను విన్నవించిన రేవూరి**
**-నిధులు విడుదల చేస్తూ వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులు**
**-అంగరంగ వైభవంఆ మినీ మేడారం జాతరకు రంగం సిద్ధం**
**-సీఎం రేవంత్‌రెడ్డికి దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖకి కృతజ్ఞతలు తెలిపిన పరకాల ఎమ్మెల్యే**
**- ఎమ్మెల్యే చొవరకు హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

అగ్రంపహాడ్ మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఇంతవరకు జరగని విధంగా ఈ సారి అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు రంగం సిద్ధమైంది. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి చొరవతో హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహడ్‌లో భక్తుల సౌకర్యార్థం సమ్మక్క- సారలమ్మ జాతరకు



రూ.59.65 లక్షల నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్‌టీ నెం:2ను విడుదల చేసి ఉత్తర్వులు జారీ చేశారు. జాతర నిర్వా హణకు సంబంధించి గత నెల డిసెంబర్ 23న అగ్రంపహాడ్‌లోని సమ్మక్క-సారలమ్మ గద్దెల దగ్గర జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి నిర్వ హించిన సమీక్ష సమావేశం సత్ఫలితాన్నిఇచ్చింది. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు పారి శుద్ద్యంతో పాటు రోడ్లు ఇతర వసతుల ఏర్పాట్లకు రూ.59.65 లక్షల నిధులు అవస˘రమని గుర్తిం చారు. జాతర అంశంపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పట్టుబట్టారు. జాతర విశిష్టతను దేవాదాయ, అటవీశాఖ మంత్రివర్యులు కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రికి విన్నవించి అభ్యర్థించి నిధులను రాబట్టారు. ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు ములుగు జిల్లాలోని మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు చేయ నున్నట్లు రేవూరి ప్రకాష్‌రెడ్డి తెలియజేశారు. తన విజ్ఞప్తికి స్పందించి నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి సహకరించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకి రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో జాతర భక్తులకు ఇబ్బందులు కలగకుండా మౌళిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ మేడారం జాతరగా జరిగే ఈ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

# నేటి నుండి రాహుల్ భారత్ జూడో న్యాయ్ యాత్ర

**మొదటి పేజి తరువాయి :**



రాష్ట్రంలో ఓ వైపు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మరోవైపు మల్లు బట్టివిక్రమార్క తెలంగాణలో పాదయాత్రలు చేపట్టి తెలంగాణలో కాంగ్రెష్ అధికారంలోకి రావడానికి పాదయాత్రలే ప్రధాన అంశమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత పది సంవత్సరాల మోది పరిపాలనలో దేశంలో ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకోవడానికి రాహుల్ చేపట్టే యాత్రకు దేశ ప్రజల నుండి విశేష స్పందన లభించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఈ యాత్ర 66 రోజుల పాటు 15 రాష్ట్రాలలో 110 జిల్లాల మీదుగా 6713 కిలో మీటర్లు కొనసాగనుంది. ఇందులో వంద లోక్‌సభ, 337 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. కాగా ఈ యాత్రలో పాల్గొనడానికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ఉదయం మణిపూర్‌కు వెళ్లనున్నారు. ఈ యాత్రల సందర్భంగా దేశంలో మోది నిరంకుశ పాలనను గద్దె దించడం కోసం కలిసొచ్చే పార్టీలను కలుపుకొని దేశ ప్రజలకు రాభోయే రోజుల్లో సుపరిపాలన ఇండియా కూటమి ద్వారా అందించుటకు ఏఐసిసి అగ్రనేత చేపట్టిన ఈ యాత్రలో ఇండియా కూటమి నేతలు సైతం పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

## రాష్ట ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**మంత్రి కొండా సురేఖ**

*ప్రభాతవార్త, వరంగల్ :*

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. బోగ భాగ్యాలను అందించే భోగి, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, కనుమ పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ మొదలైన ప్రజాపాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో జరుపుకోవాలని అన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

*మహబూబాబాద్,జనవరి13,ప్రభాతవార్త*



మహబూ బాబాద్ జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగలను పురస్క రించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ శనివారం శుభా కాంక్షలు తెలిపారు. రైతులు పండించే ధాన్యం ఇంటికి వచ్చే శుభవేళ జరుపుకునే పండుగ సంక్రాంతి అని, మన దేశం వ్యవ సాయ ఆధారిత ప్రాంతం కావడం గొప్ప అదృష్టం అన్నారు. రైతాంగ కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ఆనందోత్సవాలతో పండుగను నిర్వహించుకోవాలి

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

జిల్లా ప్రజలు సంక్రాంతి పండుగను ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ సిక్తపట్నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులంతా కలిసి సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావడంతో పాటు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## భోగి..భాగ్యాలు

**మొదటి పేజి తరువాయి :**

*ప్రభాతవార్త, వరంగల్ :*

తెలుగువాళ్ల జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగను మూడు రోజులపాటు వైభవంగా నిర్వహిస్తారు. మొదటి రోజు భోగి పండుగా, రెండో రోజు సంక్రాంతి, మూడో రోజు కనుమ పండుగా జరుపుకుంటాం.

**మొదటి రోజు భోగి**

భోగి పండుగా సాధారణంగా జనవరి 13 లేదా 14వ తేదీలలో వస్తుంది. దక్షిణాయనంలో సూర్యుడు రోజురోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్దికొద్దిగా దూరమవుటం వల్ల భూమిపై చలి బాగా పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగభగ మండే చలి మంటలు వేసుకునే వారు. ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగభగ మండే మంటలు వేయడం వల్ల ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చింది. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవం అని. ఆనందంగా దేనిని అనుభవిస్తామే లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దాని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు.

**భోగి మంటలు..**

చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున తెలుగువారు మంటలు వేసి చలికాచుకుంటారు. ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగి మంటలు ఎక్కువగా తాటి ఆకులను ఉపయోగిస్తారు. తెల్లవారుజామున సాధారణంగా 3 నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందు వారు ఈ మంటలు వేస్తారు, చిన్నా పెద్దలు భోగి మంటల సెగతో కాచుకున్న వేడినీటితో లేదా మాములు నీటితో తలస్నానం చేతిస కొత్త బట్టలు ధరిస్తారు, కానీ భోగి రోజు ముగ్గ వేయడం ఒక ప్రత్యేకత. ఈ రోజు మరింత రంగు రంగుల రంగవల్లిలు వేస్తారు. అలాగే భోగి పండుగ రోజు పిల్లలపై రేగు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు. అందేచేత ఈ పళ్లను భోగి పళ్లు అంటారు. ఈ మూడు రోజుల పండుగ దినాలు పట్టణాలు, ఊర్లలో ఆనందంగా గుడుపుతారు.

## ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి

*గార్ల, జనవరి13 ప్రభాతవార్త:*

భోగి సంక్రాంతి పండుగను పురష్కరించుకొని ఐద్వ, డివైఎఫ్ఐ మండల కమిటి ఆద్వర్యంలో ఈనెల15న ఉదయం 10.30గం.లకు స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ కూడలీ మహిళలకు నీర్వహించనున్న పోటీలను విజయవంతం చేయా లని ఐద్వ మండల కార్యదర్శి అలవాల సత్యవతి కోరారు. శనివారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమే మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలను మరచి పోకుండా గుర్తుండే విధంగా పతియేటా సంక్రాంతి పర్వదినాన ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈముగ్గుల పోటీలలో విజేతలను ఎంపికచేసి బహుమతులు అందజేయడం జరుగుతుందని, ఆసక్తి గల మహిళలు, యువతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అత్యధికంగా మహిళలు పాల్గొని ముగ్గుల పోటీలను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వ, డివైఎఫ్ఐ నాయకులు తాళ్ళపల్లి రమా, కందునూరి సుజాత, తెలగర్ల నాగమణి, అలవాల వేద, రాజేష్, తదితరులున్నారు.